జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :155 | పేజీలు 8 | వెల : 5 | ఫిబ్రవరి 18 మంగళవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# ప్రతి రాష్ట్ర రాజధానిలో బాలాజీ ఆలయం నిర్మిస్తాం

**'కలియుగ దైవం వేంకటేశ్వర స్వామివారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని భావిస్తున్నాం.**

**కూటమి ప్రభుత్వ పాలనలో ఆలయాల పునరుద్ధరణకు రూ.134 కోట్లు వెచ్చించాం. అర్చకులకు కనీస వేతనం రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచాం. చిన్న ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద సాయాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచాం. నిరుద్యోగులైన వైదికులకు నెలకు రూ.3 వేలు గౌరవభృతి ఇస్తున్నాం.**


తిరుపతి: 'కలియుగ దైవం వేంకటేశ్వర స్వామివారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని భావిస్తున్నాం. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో తితిదే ఆధ్వర్యంలో బాలాజీ ఆలయాలు నిర్మిస్తాం. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోనూ హిందువులు అధికంగా ఉన్న విశ్వనగరాల్లో శ్రీవారికి మందిరాలు కడతాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తిరుపతిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో ప్రారంభ కార్యక్రమంలో సోమవారం చంద్రబాబు ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. 'మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదు, అభివృద్ధికి సూచికలు. ఆర్థిక వ్యవస్థలో ఆలయ పర్యాటకానికి ప్రత్యేక పాత్ర. దేశంలో ఆలయాల ఎకానమీ విలువ రూ.6 లక్షల కోట్లు ఉంటుంది. ఆధ్యాత్మిక సంపద పరిరక్షణలో ఏఐ ఇంటిగ్రేషన్, ఫిన్‌టెక్ సొల్యూషన్స్, విరాళాల వినియోగం, సుస్థిరత, భద్రత, రద్దీ నియంత్రణ, ఆర్థిక పారదర్శకత వంటి అంశాలపై ఈ సదస్సు చర్చిస్తుంది. ఆలయాల నిధుల నిర్వహణ, చట్టపరమైన సవాళ్లకు పరిష్కార మార్గాలను చూపుతుంది. ఆలయాల్లో ఏఐ సాంకేతికత ఇంకా పెరగాలి' అని చంద్రబాబు ఆకాంక్షించారు. చిన్న ఆలోచనతోఅన్నదానానికి శ్రీకారం'చిన్న ఆలోచనలు ఎంతో మేలు చేస్తాయనడానికి తితిదే అన్నదాన ట్రస్టు ఓ ఉదాహరణ. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 1983-84లో తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అన్నదాన ట్రస్టుకు రూ.2 వేల కోట్ల మూలనిధి ఉంది. నేను 2003లో ప్రారంభించిన ప్రాణదానం ట్రస్టు మూలనిధి రూ.440 కోట్లకు చేరింది. వేంకటేశ్వరస్వామి మహిమగల దేవుడు. తిరుమలలో ఎవరైనా తప్పుచేస్తే, వారిని ఈ జన్మలోనే శిక్షిస్తాడని చిన్నప్పటి నుంచి నమ్ముతున్నాను. అందుకే ఎవరినీ ఇక్కడ తప్పు చేయనివ్వం' అని చంద్రబాబు స్పష్టంచేశారు.

## జగన్ చేసిన అప్పులపై కట్టాల్సిన వడ్డీనే రూ.24,944 కోట్లు: లోకేశ్



అమరావతి: వైకాపా ప్రభుత్వంలో జగన్ చేసిన అప్పులపై కడుతున్న వడ్డీ రూ.24,944 కోట్లకు చేరిందని మంత్రి లోకేశ్ తెలిపారు. '2019 నాటికి మొత్తం అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి చెల్లిస్తున్న వడ్డీ రూ.14,155 కోట్లు. దీనికంటే జగన్ పాలనలో చేసిన అప్పులపై కడుతున్న వడ్డీనే అధికం' అని లోకేశ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పత్రాలను 'ఎక్స్'లో జత చేశారు.

## ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ ఉండాలి



అమరావతి: ఆర్టీసీ బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని, దీన్ని సరిదిద్దాలని సూచించారు. ఉండవల్లిలోని నివాసంలో దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసీ సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజాస్పందనపై సీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. 'ప్రతి శాఖ గాడిన పడాలి. ప్రజలకందించే సేవల్లో స్పష్టమైన మార్పు కనిపించాలి. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్‌పై కేవలం చర్చించడమే కాదు. పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలి. అవినీతికి, నిర్లక్ష్యానికి పాల్పడిన చోట చర్యలు తీసుకోవాలి. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తా. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులిస్తాం. వెనుకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పనిచేయాలి' అని సూచించారు. ఎక్కువ ఫిర్యాదులొస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు....'దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్ధిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సీఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే వాటిని డెలవరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టాలి. ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. సిలిండర్ డెలవరీ అయిన 48 గంటల్లో డబ్బు ఖాతాకి జమ కావడం లేదని కొంతమంది ఫిర్యాదులొచ్చాయని, దీనికి కారణాలు విశ్లేషించి సాంకేతికంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించాలి' అని అన్నారు.

## బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్.. చికెన్ సేల్స్ ధమాల్

**ఇబ్బందుల్లో సెంటర్ నిర్వాహకులు**

**అమ్మకాలు తగ్గినా తగ్గని ధర**

**తినేందుకు ముందుకు రాని ప్రజలు**

**ఆదివారమైనా చికెన్‌కు దూరందూరం**



జగిత్యాల: బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్‌తో ఉమ్మడి జిల్లావ్యాప్తం గా చికెన్ అమ్మకాలు భారీగా తగ్గాయి. చికెన్ సెంటర్లు గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తోందని, చికెన్ తినొద్దని ఇటీవల ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు, కొన్ని జిల్లాలో బర్డ్‌ఫ్లూ కేసులు నమోదు కావడంతో ఉమ్మడి జిల్లాలో భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువగా ఉడికించిన చికెన్ తింటే వైరస్ ఉండదని అధికారులు చెబుతున్నా వైరస్ వ్యాపిస్తోందని సోషల్ మీడియాలో ఎక్కువ వైరల్ కావడంతో ప్రజలెవరూ ముందుకు రావడం లేదు. మరోవైపు చికెన్ అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గడం లేదు. ఉమ్మడి జిల్లాలో ప్రతి చికెన్ సెంటర్‌లో సగానికిపై విక్రయాలు తగ్గిపోయాయి.

**అసలే పెళ్లిళ్ల సీజన్**

ప్రస్తుతం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం మంచి రోజులు కావడంతో రెండునెలలపాటు శుభకార్యాలు అధికంగా ఉన్నాయి. శుభకార్యాల్లో చికెన్ తప్పనిసరి. ఈ క్రమంలో బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్‌తో వివాహాల్లో చికెన్ వడ్డించాలా..? వద్ద సంశయంలో ప్రజలు ఉన్నారు. చాలా మంది చికెన్ తినాలంటే జంకుతుండటంతో మటన్, ఫిష్, ఎగ్స్ పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. చికెన్‌కు కొంత తక్కువ ధర ఉండటంతో చాలామంది దీనివైపే దృష్టి సారిస్తుంటారు. ప్రభుత్వ హాస్టళ్లు, వైద్య కళాశాల హాస్టళ్లలో చికెన్ నిలిపివేస్తున్నారు. మటన్, చేపలకు రేటు ఎక్కువగా ఉండటంతో అది కూడా పెట్టలేని పరిస్థితి నెలకొంది.



## కుల సంఘాలకు హైకోర్టు షాక్

**ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్**

**మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం**

**హైదరాబాద్:** కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిం దన్నా రు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు.

ఉదయం

## ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు

**రంగారెడ్డి:**కేసీఆర్ ప్లెక్సీలు, బ్యానర్లను మీరు చించేయొచ్చు కానీ.. ప్రజల గుండెల్లో నుంచి మాత్రం కేసీఆర్‌ను తొలగించలేరని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలను చించేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గత పదేండ్లలో ఏ నాయకుల ప్లెక్సీలను తాము చింపేయలేదని స్పష్టం చేశారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్‌లో, చందన చెరువు కట్టపై ఆమె మొక్కలు నాటారు. అనంతరం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ బొమ్మ కనిపిస్తేనే భయం వేస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ నేతను రాష్ట్రంలో జీవించే హక్కు లేదని విమర్శించారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చిల్లర మల్లర రాజకీయాలకు పాల్పడుతుందని ఆమె మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్టాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించిన ఘనత ఆయనదే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేశ్ గౌడ్, దీప్‌లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి, రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరుస నష్టాల నుంచి తేరుకున్న మార్కెట్లు

**ముంబై:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు వాణిజ్య యుద్దాలకు కారణమవుతానే భయంతో ప్రపంచ మార్కెట్లు వరుస నష్టా లను ఎదుర్కొంటున్నాయి. వరుసగా ఎనిమిది రోజులు భారీ నష్టాలతో నేల చూపులు చేసిన దేశీయ సూచీలు సోమవారం కాస్త ఊపిరి పీల్చుకున్నాయి. సోమవారం ఉదయం కూడా స్టాక్ మార్కెట్లు నష్టాలతోనే ప్రారంభమయ్యాయి. అయితే చివర్లో నష్టాల నుంచి బయటపడి లాభాలతో రోజును ముగించాయి. ముఖ్యంగా భారీ నష్టాలను చవిచూస్తున్న మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ కాస్త కోలుకున్నాయి. గత శుక్రవారంతో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 300 పాయింట్లు నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 600 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 294 వద్ద ఇంట్రాడే కనిష్టానికి పడిపోయింది. అయితే మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. చివరకు 57 పాయింట్ల స్వల్ప లాభంతో 75, 996 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఉదయం 22, 750 కంటే కింద పడిపోయి ఆ తర్వాత కోలుకుంది. చివరకు 30 పాయింట్ల స్వల్ప లాభంతో 22, 959 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో మనప్పురం ÷నాన్స్, సీజీ పవర్, అశోక్ లేలాండ్, ఆస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాలను ఆర్జించాయి. పీబీ ఫిన్‌టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, సుప్రీమ్ ఇండస్ట్రీస్, వరుణ్ బేవరేజెస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 195 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.88గా ఉంది.

## కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !

ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷– ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. మొత్తంగా సర్వే అభాసు పాలయ్యింది. పరస్పర విమర్శలు మిగిలాయి. మోడీ కులంతో పాటు, రాహుల్ కులం గురించి కూడా విమర్శలు రావడం చూస్తున్నాం. ఇకపోతే పాలనా పగ్గాలు చేపట్టిన తరవాత కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలోనే రేవంత్ రెడ్డి కాలం గడిచి పోతోంది. ఢిల్లీ ప్రదక్షిణలకే సమయం సరిపోవడం లేదు. ఢిల్లీ నేతలు కూడా తరచూ తిప్పించుకునే పనిని మానడం లేదు. ఇకపోతే మంత్రులు ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిస్థితి దినదినగండంగా ఉంది. స్పష్టమైన పనులు చేపట్టలేదు. పాలనలో దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ముద్ర పాలనపై ఇంకా పడలేదు. ఎందుకంటే కాంగ్రెస్ 15 నెలల పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. కనీసం రేషన్ కార్డుల సంస్కరణలు జరగేలదు. కిలో బియ్యం ధరలను పెంచలేదు. ఖర్చులను తగ్గించుకోవడం లేదు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజలను ఎంతోకాలం నమ్మించలేమని కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే మంచిది. బిసి కులగణన లాంటిది హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది. రైతురుణ మాఫీ వల్ల లాభం కన్నా విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరలేదు. రైతు రుణ మాఫీ చేసి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు సక్రమంగా జరగలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా నేతల్లో స్పష్టత లేదు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే సాధ్యమా అన్నది ఆలోచన చేయడం లేదు. పేదలకే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అన్న ధృడవైఖరి కొరవడింది..మొత్తం మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన మేర పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యాపిస్తోంది. ఈ వ్యతిరేక భావనను మొగ్గలోనే తొలగించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్రతిష్ఠపాలవుతుంది. కేంద్రంలోని కాంగ్రెస్ అధిష్టానం కూడా స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలి. అదేపనిగా నేతలను ఢిల్లీకి పిలించుకుని కాలక్షేపం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. లేకుంటు కాంగ్రెస్ మారదన్న ధృడవైరికి ప్రజలు రాగలరు.

## రాష్ట్ర కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితులు ?

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపైకి తేవడం, ప్రభుత్వంతో సమన్వయం చేయడంలో కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆమె పెద్దగా ప్రభావం చూపలేకపోయార. అలాగే పార్టీ శ్రేణులు కలసి నడిచేలా చేయలేకపోయారన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో అనూహ్యంగా అమెను మార్చారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియిమించారు. నిజానికి ఇది ఊహించని పరిణామం. ఇకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిందంటూ విమర్శలు చేస్తున్న సిఎం రేంవత్ , మంత్రులు తమ హయాంలో జరుగుతున్న అవినీతి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందకే అవినీతి విషయంలో కూడా ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. కొంత మంది మంత్రులు ఒంటెద్దు పోకడలతో ఉన్నారు. ఇలాంటి వారిని మందలించి దారికితేవడంలో దీపాదాస్ మున్షీ విఫలం అయ్యారు. అలాగే ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని కొందరు శాసనసభ్యులు వాపోతున్నారు. వారు ప్రత్యేకంగా గ్రూప్ మీటింగ్‌లు పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేలలో నెలకొన్న ఈ భావన అసంతృప్తికి దారి తీయకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేల్కొనడం మంచిది. అందుకే ముందుగా దీపాదాస్‌పై వేటు పడిందన్న విమర్శా ఉంది. పార్టీ ఫండ్ కోసం తెలంగాణపై ఆధారపడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రభుత్వ పనితీరు మెరుగుకు మార్గదర్శనం చేయలేని పరిస్థితిలో ఉంది. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేయడంతో ప్రతి అవసరానికీ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఆధారపడుతోంది. ఈ కారణంగా ప్రభుత్వంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మార్చడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యతిరేక సందేశం ఇచ్చిందని అంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఈ కారణంగా ఎన్నికల ఫలితాల తర్వాత డీలా పడిపోయిన భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి.

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు



### రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు

### అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,:**దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.
దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిం చారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నా యని, ప్రజలంతా
జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటిం చాలని, పరిస్థితులను అధికారులు సునిశితం గా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో
పోస్టు చేశారు. 'ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకు న్నా యి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉం డాలి. పరిస్థితులను అధికారులు సునిశితం గా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

**హైదరాబాద్:** కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఓ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆ÷–లనైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో
పాల్గొని అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ప్రాణాలకు తెగించి పోయినా ఫలితం దక్కలేదు

**చండీగఢ్:** డంకీ మార్గంలో ప్రాణాలకు తెగించి, అమెరికా చేరినా..తిరుగు టపా కట్టక తప్పలేదని వలసదారులు ఆవేదన చెందారు. దీఇకితోడు ఏజెంట్ మోసంతో లక్షలు పోగొట్టుకున్నామని అన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను వెనక్కు పంపడంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏమాత్రం వెనుకాడడం లేదు. ప్రత్యేక విమానాల్లో వారిని తిప్పి పంపిస్తున్నారు. ఫిబ్రవరి 5న అమెరికా నుంచి మొదటి విమానంలో 104 మంది భారత్‌కు చేరుకోగా, శనివారం నాడు రెండో బ్యాచ్‌లో 116 మంది వచ్చారు., ఆదివారం రాత్రి మూడో బ్యాచ్‌లో 112 మంది అమెరికా నుంచి అమృత్‌సర్‌కు చేరుకున్నారు. అలాంటివారిలో ఒకరైన పంజాబ్ వాసీ 38 ఏళ్ల మణ్‌దీప్ తాను అక్రమ మార్గమైన డంకీరూట్‌లో ఎన్నికష్టాలు ఎదుర్కొని ప్రాణాలకు తెగించి ఎలా అమెరికాకు చేరుకుని అరెస్ట్ అయినదీ తన బాధలన్నీ వివరించాడు. చట్టపరంగా తనను అమెరికాకు తీసుకెళ్తానని ఏజెంట్ నమ్మించి రూ. 40 లక్షలు వసూలు చేశాడని, చివరకు తనను ప్రమాదకరమైన డంకీ రూటులో తీసుకెళ్లాడని వివరించాడు. అత్యంత ప్రమాదకరమైన ఈ డంకీ రూటులో ప్రయాణానికి సంబంధించి అనేక వీడియోలు పాత్రికేయులకు చూపించాడు. తన ట్రావెల్ ఏజెంట్, సబ్ ఏజెంట్లు తనను నరక కూపం లోకి నెట్టివేశారని వాపోయాడు.

# గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

గుంటూరు:గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీ మహిళలు ప్రయాణిస్తున్న ఆటోను పల్లె వెలుగు బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో ఏడుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. సుద్ధపల్లి నుండి కంతేరుకు 10 మంది మహిళా కూలీలు సోమవారం ఉదయం ఆటోలో బయల్దేరారు. చేబ్రోలు మండలం నారా కోడూరు–బుడంపాడు గ్రామాల మధ్య గుంటూరు డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు.. ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మృతులు సుద్ధపల్లికి చెందిన అల్లంశెట్టి అరుణ, కుర్రా నాంచారమ్మ, తోట సీతారాములుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు
చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో వ్యవసాయ కూలీల మృతిపై సీఎం విచారం వ్యక్తం చేశారు. కూలీ పనుల కోసం వెళ్తున్న మహిళలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై మంత్రి నాదెండ్ల మనోహర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి... బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన కలచి వేసిందని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాద వార్త తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం జీజీహెచ్ లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పరామర్శించారు. జీజీహెచ్‌లో మృతుల కుటుంబ సభ్యులను ధూళిపాళ్ల ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళా కూలీలు దుర్మరణం చెందడం విచారకరమన్నారు. చనిపోయిన వారందరూ కూడా రెక్కల కష్టం మీద జీవించేవారు కావడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ వైద్యులకు సూచించామని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాధితులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన రహదారిని మరింత విస్తరించే అంశం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# ప్రజలే ఫస్ట్ ...ప్రభుత్వం విధానం

అమరావతి: ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని....దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిలో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వాలని సిఎం అన్నారు. ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలని...అయితే వాటి అమలులో అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు బాగుంటేనే అన్ని కార్యక్రమాల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని...అప్పుడే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని సిఎం అన్నారు. మెక్కుబడి పనితీరుతో మార్పు రాదుఅనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని...వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సిఎం అన్నారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని...గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా...మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని సిఎం సూచించారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని....సాధ్యమైనంత ఎక్కువ టెక్నాలజీ వాడాలని సిఎం సూచించారు. శాఖల పనితీరుపై నిరంతరంగా సర్వేల ద్వారా నివేదికలు తెప్పిస్తామని సిఎం అన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ పై వారానికి నాలుగు విభాగాలపై సమీక్ష చేస్తున్న సిఎం....ఈ రోజు దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసి సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందనపై సమీక్ష నిర్వహించారు. ఈ విభాగాల్లో లబ్దిదారులు, ప్రజల నుంచి ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూర్ కోడ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా రివ్యూ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని... ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్ ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం అన్నారు. దీపం పథకందీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్దిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సిఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే...వాటిని డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ తీసుకోవాలని సిఎం సూచించారు. సిలిండర్ల డెలివరీలో ఫిర్యాదులు వస్తే...ఆ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు అకౌంట్ లో జమ అయ్యిందా లేదా అనే విషయంలో ప్రజల నుంచి సమాచారం సేకరించగా... 48 గంటల్లో డబ్బు జమ అవ్వడం లేదు అని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీనికి కారణాలు విశ్లేషించి... సాంకేతికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఎం ఆదేశించారు. ఆర్టీసీ సర్వీసులుఆర్టీసీ సర్వీసులకు సంబంధించి సదరు బస్సు సమయానికి బయలుదేరిందా...నిర్ధేసిరచిన సమయానికి గమ్యానికి తీసుకువెళ్లారా..బస్ స్టాండ్ లో సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఆర్టిసి బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు. బస్ స్టాండ్ లలో మౌళిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా...దాన్ని సరిదిద్దాలని సిఎం సూచించారు. ఇప్పటికి 1100 బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ పెట్టామని అధికారులు చెప్పగా....మొత్తం 11 వేల బస్సులతో పాటు బస్ స్టాప్ లు, బస్ స్టేషన్ లలో కూడా విరివిగా క్యూర్ ఆర్ కోడ్ ఉంచి...ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే బస్ స్టాండ్ లలో ఉండే క్యాంటీన్ లలో ఆహారం, ధరలు వంటి వాటిపైనా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని...తద్వారా నాణ్యమైన సేవలు అందేలా చూడవచ్చని సిఎం అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# బాత్రూమ్‌లోకి తొంగిచూస్తున్నారంటూ నిరసన

**ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకోని పోలీసులు..?**

**అనంతపురం జిల్లా, ఉదయం న్యూస్**




బుక్కరాయసముద్రం మండలంలోని సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది. జంతులూరు వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో గత కొన్ని రోజులుగా విద్యార్థినుల వాష్ రూమ్ లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తొంగి చూస్తున్నారు. గతంలోనే ఇది గుర్తించిన విద్యార్థులు విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

అయితే అప్పట్లో బుక్కరాయసముద్రం పోలీసులు దీనిపై చాలా నిర్లక్ష్యంగా వహించారని విమర్శలున్నాయి. పైగా ఎమ్మెల్యే అయిన బండారు శ్రావణి యూనివర్సిటీకి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఇప్పటివరకు ఆ మహిళా ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోలేదు. విద్యార్థులు అంతకంటే రక్షణ లేదని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తాజాగా ఆదివారం రాత్రి కూడా కొందరు గుర్తు తెలియని అగంతకులు తమ వాష్ రూములోకి తొంగు చూస్తుండటాన్ని విద్యార్థినులు గమనించారు. వెంటనే కేకలు వేయగా గుర్తుతెలియని వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే విద్యార్థినులు ఈ విషయాన్ని మరోసారి పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

వారి నుంచి నిర్లక్ష్యపు సమాధానం వచ్చిందంటూ అర్ధరాత్రి వేళ రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఒక సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థినులకు రక్షణ లేకపోవడం ఏంటని తీవ్రస్థాయిలో వారి తల్లిదండ్రులతో పాటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుక్కరాయసముద్రం పోలీసులపై గత కొన్ని రోజులుగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఒక యూనివర్సిటీలో విద్యార్థినులకు ఇలాంటివి జరుగుతున్నా. కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే చర్యలకు ఆదేశించినా, ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# నూతనంగా నియమితుడైన ఎస్సై హనుమంత రెడ్డికి అభినందనలు

**ఉదయం న్యూస్ దొర్నిపాడు**





దొర్నిపాడు మండలంకు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన %+%. హనుమంత రెడ్డి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్చాన్ని అందించడం జరిగింది..అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు నూతనంగా నియమితుడైన ఎస్సై హనుమంత రెడ్డికి అభినందనలు తెలుపుతూ దొర్నిపాడు మండలం మా సొంత మండలం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...

# కొత్త రేషన్ కార్డుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం.
రేషన్?కార్డుల జారీకి అధికారులు ఏర్పాట్లు చేయాలి
ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్?కార్డులు ఇవ్వాలి.
కొత్త రేషన్ కార్డుల కోసం పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

# పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను

## సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సిద్ధం కావాలని

## జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి అన్నారు.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈనెల 27వ తేదీన జరగనున్న కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రులలు, మరియు నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సమర్థవంతంగా నిర్వహించేలా ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికలలో ఓటు వేసేవారు అందరూ చదువుకున్న వారు కాబట్టి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎలా ఓటు వేయాలో వారికి పూర్తి అవగాహన ఉన్నా కూడా ఓటు వేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం బయట ఎలా ఓటు వేయాలో చూపే ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పిఓ డైరీ మెయింటెన్ చేయడం, రిపోర్ట్స్ అందించడం సమయానికి చేయాలని, పోలింగ్ ఏజెంట్ల విధులు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల సీలింగ్ తదితర అన్ని రకాల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎలాంటి రిమార్క్ రాకుండా కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల పిఓలు, ఓపివోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ కీ వత్తాసు పలుకుతున్న నందవరం ఏం ఈ ఓ సుదర్శన్ రెడ్డి ను సస్పెండ్ చేయాలి - ఆర్ పి ఎస్ ఎఫ్

**సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కీ వినతిపత్రం అందచేసిన ఆర్పీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



ప్రతినిధి నందవరం మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ కీ వత్తాసు పలుకుతున్న ఏం ఈ ఓ సుదర్శన్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి అని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారికి ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నందవరం మండలం లో ప్రైవేట్ స్కూల్స్ సరైన ఫైర్, పొల్యూషన్, సౌండ్, అనుమతులు లేవు అని అలాగే క్వాలిఫైడ్ టీచర్స్ లేరు అని ఈ విషయం పై ఏం ఈ ఓ కీ చాలా సార్లు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం వహిస్తూ ప్రైవేట్ స్కూల్స్ కీ వత్తాసు పలకుతున్నారు. దీన్ని బట్టి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం నుంచి ఏం ఈ ఓ సుదర్శన్ రెడ్డి ముడుపులు తీసుకున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. విద్య అధికారులు కు ఏం ఈ ఓ పై ఫిర్యాదు చేసిన నిమ్మకు నిరుత్తినట్లు వ్యహరిస్తునారు. అనంతరం సబ్ కలెక్టర్ గారు ఈ విషయం పై దృష్టి సారిస్తూ వెంటనే డి ఈ ఓ కీ వాట్సాప్ ద్వారా చేరావేసి ఏం ఈ ఓ పై చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నాయకులు బడేసా, నవాజ్,చందు తదితరులు పాల్గొన్నారు

# పిడుగురాళ్ల మున్సిపాలిటీ పై ఎగిరిన టిడిపి జెండా



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 17**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మున్సిపాలిటీపై తెలుగుదేశం పార్టీ ఎవ్వరూ ఊహించని విధంగా జెండా ఎగుర వేసింది. రెండు సార్లు వాయిదా పడిన పిడుగురాళ్ళ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అభివృద్ధి నినాదంతో వైఎస్సార్ సీపీకి షాక్ ఇచ్చారు. వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం పిడుగురాళ్ళ మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్ సహా 17 మంది కౌన్సిలర్లు గురజాల ఎమ్మెల్యే యరపతినేని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో సోమవారం వైస్ చైర్మన్ ఎన్నిక వరకు వైఎస్సార్ సీపీ ఖాతాలో ఉన్న పిడుగురాళ్ళ మున్సిపాలిటీ ఇప్పుడు టిడిపి వశం అయింది. పిడుగురాళ్ళ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్ సహా 17 మంది కౌన్సిలర్లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, ఎన్నికల తర్వాత అభివృద్ధిపైనే తన దృష్టి ఉంటుంది అని అన్నారు. అందరం కలిసి పిడుగురాళ్ళ పట్టణ అభివృద్ధికి కలిసి ముందుకు సాగుదామని ఎమ్మెల్యే యరపతినేని స్పష్టం చేశారు. నాలుగు మాసాల్లో మున్సిపల్ కార్యాలయం పూర్తి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్ సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు, వైస్ చైర్మన్ వున్నం భారతి, కొత్త పుష్పలత, కొత్త తులసి, జోగిపర్తి సుజాత, నంద్యాల ఆంజనేయులు, బడిగుంచల నాగమణి, అజ్మీర శారద, కుక్కమూడి మేరీ కుమారి, పసుపులేటి ఆనందబాబు, గర్రె నాగేశ్వరరావు, తురకా ముక్కంటి, షేక్ సైదావలి, ఉప్పు దేవి, షేక్ సైదాబీ, నాగోతు పద్మావతి, పోలు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.



**టిడిపి తీర్థం పుచ్చుకున్న ఛైర్ పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు వైస్ చైర్మన్ పదవి దక్కించుకున్న టిడిపి వైస్ చైర్మన్ గా ఎన్నికైన ఉన్నం భారతి పిడుగురాళ్ళ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా టిడిపి తీర్థం పుచ్చుకున్న 17 మంది కౌన్సిలర్లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేనిపట్టణ అభివృద్ధికి కలిసి ముందుకు వెళ్దామన్న ఎమ్మెల్యే యరపతినేని**

# అహోబిలం బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై నంద్యాల %=ఙూ% ఆఫీస్ లో రివ్యూ మీటింగ్

**ఉదయం న్యూస్ అహోబిలం**



రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఆళ్లగడ్డ %మీూూ% భూమా అఖిలప్రియ గారు, నంద్యాల %=ఙూ% విశ్వనాథ్ గారు, ఆళ్లగడ్డ %ఙూూ% సంబంధిత అధికారులు,....బ్రహ్మోత్సవాల కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించిన ఆళ్లగడ్డ %మీూూ% భూమా అఖిలప్రియ గారు ...బ్రహ్మోత్సవాలకు వచ్చిపోయే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పోలీస్ మరియు రవాణాశాఖ అధికారులకు ఆదేశించిన %మీూూ% భూమా అఖిల ప్రియ గారు....

# కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !

ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷– ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది.

# బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో మాట్లాడతా...

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలపై బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో తప్పకుండా మాట్లాడుతానని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ అన్నారు. సోమవారం శాసన సభ్యుల నివాస గృహంలోని చాంబర్లో అంగన్వాడి నాయకురాలు అంగన్వాడి టీచర్లు వినతి పత్రం సమర్పించారు. ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు వసుంధర దేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమ తమ సమస్యలను శాసన సభ్యులకు విపులంగా వివరించారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబర్ నుంచి 2024 జనవరి వరకు అంగన్వాడి టీచర్లు, ఆయాలు పలు డిమాండులు నెరవేర్చాలని నిరగదిక సమ్మె చేయడం జరిగిందన్నారు. రూ 26, వేలు వేతనం మంజూరు చేస్తూ పని భారం తగ్గించాలని , రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పలు సమస్యలు పరిష్కరించాలన్నారు. 42 రోజులు సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సమ్మెను ఆపాలని అనేక నిర్బంధాలతో పాటు ఎస్మా చట్టాన్ని జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చివరకు చర్చలు జరిపి ఒక ఒప్పందానికి రావడం జరిగిందని అఖిలప్రియ కు వివరించారు. సమ్మెలో తెలుగుదేశం పార్టీ మద్దతు ఇచ్చి అన్ని విధాల సహకరించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న చంద్రబాబు లోకేష్ లు పవన్ కళ్యాణ్ తో పాటు అంగన్వాడీ కార్యకర్తలకు సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేతనాలు పెంచి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం వచ్చి 8 మాసాలు గడుస్తున్నా సమస్యలపై స్పందన లేదని అంగన్వాడి కార్యకర్తలు శాసనసభ్యులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో తమ సమస్యలను చర్చించి పరిష్కరించాలని కోరారు. తప్పకుండా అసెంబ్లీలో అంగన్వాడి సమస్యలపై చర్చించడానికి సహకరిస్తామని శాసనసభ్యులు భూమా అఖిలప్రియ హామీ ఇవ్వడం జరిగింది. వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కాకి సుజాత, ఇందుమతి రాజేశ్వరి, తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, సువర్ణమ్మ, సుశీల, సుమలత సునీత తదితరులు ఉన్నారు.

# మాజీ డిప్యూటీ సి.యం ను కలిసిన తుగ్గలి మండల టీడీపీ నాయకులు

**తుగ్గలి:ఉదయం న్యూస్**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ సియం రెవిన్యూ శాఖా మాజీ మంత్రి వర్యులు పత్తికొండ నియోజకవర్గపు తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ తండ్రి అయిన కే.యి క్రిష్ణమూర్తి ను పత్తికొండ పట్టణంలో స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాంపల్లి ఆర్ తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో కేయి క్రిష్ణమూర్తి ను తుగ్గలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం రోజున పుష్పగుచ్ఛాన్ని అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాజీ డిప్యూటీ సీఎం ఆరోగ్య యోగ క్షేమాల గురించి మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో బొందిమడుగుల సాగు నీటి సంఘం చైర్మన్ రామాంజి నేయులు,రాతన గ్రామ టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మైరాముడు,మామిళ్లకుంట గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు యడవలి తిమ్మప్ప, రాతన గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మారెన్న,మేక లక్ష్మన్న, రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ చంద్రన్న, మారెళ్ల గ్రామ టీడీపీ నాయకులు ధనుంజయ,ముక్కెళ్ళ గ్రామ టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు బుల్లెని బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు సమ్మె కాలపు ఒప్పంద హామీలు అమలు చేయాలి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలిపాత బస్టాండ్ కూడలి వద్ద ధర్నా చేసిన అంగన్వాడీలుఆళ్లగడ్డ: అంగన్వాడీలకు సమ్మె కాలపు ఒప్పంద హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. జిల్లా నాయకురాలు నిర్మలమ్మ, ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఆళ్లగడ్డ సిఐటియు కార్యదర్శి తాళ్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ ఆఫీస్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి లకు నెలకి కనీస వేతనం రూ. 26,000 ఇవ్వడంతోపాటు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. గ్యాస్ గవర్నమెంట్ ఫ్రీగా ఇవ్వాలని, టీఏ,డీఏలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న ప్రస్తుత బిల్లులన్నీ ఇవ్వాలన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి మట్టి ఖర్చులకు రూ .20 వేలు డబ్బు ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిడిపిఓ ఆఫీస్ వెనక భాగంలో మీటింగ్ సమయాల్లో టీచర్లను కింద కూర్చోబెట్టకు%శీ%డా, కుర్చీలు వేసి కూర్చున్న బెట్టి వారికి గౌరవం ఇవ్వాలన్నారు. అంతేకాకుండా స్టాండర్డ్ గా అరుగులు బండలు వేయించి రేకుల షెడ్డు వేయించి ఫ్యాన్లు సౌకర్యం కల్పిస్తూ మీటింగులు నియమిస్తే బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే కాలంలో అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోకుంటే పోరాటాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు శైలజ, పెద్దక్క, నరసమ్మ, సుధామణి, భారతి తో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుంచే విద్యలో వృత్తి శిక్షణను అంతర్భాగం చేయాలి.

ఉదయం న్యూస్: టిడిపి సాధించిన ఘనత,ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోయారని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూర్ గ్రామం తెలుగుదేశం నాయకుడు మిలటరీ సురేష్ తెలిపారు. జిడిపి మెరుపులకు సమాంతరంగా జన జీవితాలలోనూ వెలుగులు నిండాలంటే ఉపాధి సహిత అభివృద్ధి విధానాలను ప్రభుత్వాలు అనుసరించాలి. పాఠశాల స్థాయి నుంచే విద్య వృతి శిక్షణను అంతర్భాగం చేయాలి.తయారీ, ఆరోగ్య సేవలు, పునరుత్పాదక ఇంధన వనరులు, నిర్మాణం, రవాణా, చిల్లర విపని, బీమా, పర్యటకం,ఫోటోగ్రఫీ, బ్యాంకింగ్ రంగాల్లో భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు అంది రానున్నాయి. వాటిని ఒడిసి పట్టుకునే, విధంగా నవతారాన్ని ముందుకు నడిపించాలి. వీటిలో మన యువతను తీర్చిదిద్దుకోవాలి. ఉద్యోగ మార్కెట్టుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే విద్యను దేశ యువతకు అందించాలి.భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కృత్రిమ మేద రోబోటిక్స్,వర్చువల్ రియాలిటీ, డేటా సైన్స్ వంటి అధునాతన కోర్సులను ప్రవేశపెట్టాలి. నైపుణ్య విద్యకు పాఠశాల స్థాయిలోనే పునాది వేయాలి. ప్రపంచీకరణ యుగములో నైపుణ్య శిక్షణ ఆర్థిక అభివృద్ధికి సోపానం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి యువత వలసలు పోకుండా స్థానికంగానే ఉండి ఆర్థికంగా నిలదొక్కుకునే ఏర్పాటు చేస్తుండడం అభినందనీయం. ఈ క్రమంలో పరిశ్రమల అవసరాలు యువత నైపుణ్యాల నడుమ అంతరాలను గుర్తించేందుకు కూటమి ప్రభుత్వము నైపుణ్య గణనకు సిద్ధమవుతుండడం ఆహ్వానించదగ విషయమని తెలుగుదేశం నాయకుడు మిలటరీ సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

# సాగు భూములలో అక్రమంగా ఇటుకలు బట్టి నిర్వహిస్తున్న యజమానిలపై క్రిమినల్ కేసు నమోదు




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో ఇటుకుల బట్టి ప్రమాదాలలో మరణించిన 8 మంది కూలీపై పై సమగ్ర విచారణ జరిపించాలనీ తహసిల్దార్ కార్యాలయంలి లిధర్నా,వినతి: ఏఐటియుసిఎమ్మిగనూరు నియోజకవర్గంలో సాగు భూములలో అక్రమార్కులు యధాచగా ఇటుకుల బట్టి ఏర్పాటు చేసుకుని పంట భూములను నాశనం చేస్తున్న ఇటుకుల బట్టి వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం రోజున తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగిందని. లిఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు తిమ్మ, గురుడు వీరేష్, నరసింహారెడ్డి, మాట్లాడుతూ ఎమ్మిగనూరు శివార్ లో జాతీయ రహదారి 167 లో ముగితి,చెన్నాపురం, ముగితి ఫారం, కోసిగి రహదారి, ధర్మాపురం, గూడూర్ రహదారి, కర్నూల్ రోడ్ వద్ద ఇటుకుల బట్టీలు యజమానులు ప్రభుత్వ నిబంధనాలను గాలికి వదిలి ఇటుకల తయారీకి ఇష్ట రాజ్యాంగ బట్టీలను నిర్వహిస్తున్నారు. కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు మున్సిపాలిటీ ట్రేడింగ్ లైసెన్సులు,జాతీయ రహదారి కి దూరంగా ఉండాలని నిబంధనలను ఇటుకుల బట్టి యజమానులు పాటించడం లేదని వారు తెలిపారు. అదేవిధంగా ఇటుకుల తయారీదారులు పరిశ్రమల, గనులు,రెవెన్యూ,కార్మిక, విద్యుత్,రవాణా, శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలనీ కానీ ఇవేవీ పట్టించకుండా కొన్నిబట్టి యజమానులు ధనేర్జన దేంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఇటుకులను తయారు చేయడానికి ఒప్పంద కూలీలను ఒడిశా,బీహార్, వంటి రాష్ట్రాల నుండి తీసుకొచ్చి పనిచేయించడం జరుగుతుందని, ఆ కూలీలకు భద్రత భీమా, ఇల్లు సౌకర్యం, బాల కార్మికులకు దూరంగా పెట్టడం వంటి నిబంధనలో ఎక్కడ పాటించడం లేదని, కార్మిక చట్టప్రకారం ప్రతి బట్టి యజమాని పురపాలక సంఘంలో ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని వారు గుర్తు చేశారు. ఇటుకుల బట్టి తయారుదారులకు కొంతమంది రాజకీయ నాయకులు అండ దండాలతో వీరి వ్యాపారం మూడు పూలు,ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని, కాబట్టి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిలను తక్షణమే తొలగించాలని,అదేవిధంగా ఆ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు సంబంధిత అధికారులను హెచ్చరించారు.

గతంలో ఇటుకులు బట్టిలో 8మంది మృత్యువాతపై సమగ్ర విచారణ జరిపించాలి

వెంకటగిరి మూవితి ఫారం బోడుబండ తదితర ప్రాంతాలలో బట్టీల్లో గతంలో ప్రమాదాలకు గురై పలువురు మృతి చెందారని అంతేకాకుండా రేకుల షెడ్డులో నివసిస్తూ రాత్రి వేళ విద్యుదఘాతంతో 3 మరణించడం జరిగిందని, ఒక వ్యక్తి బట్టీలో ఇటుకలను తీస్తుండగా 1 చనిపోయారని ఇలా ఇప్పటికీ 8 మంది మరణించిన సంబంధిత అధికారులు వాటిలో కనీస తనిఖీలు కూడా చేసిన దాఖలు లేవు. కాబట్టి ఇప్పటి నుంచి అధికారులు తనిఖీలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీరేష్, లోకేష్, మల్లికార్జున గౌడ్, మాలిక్, ఖాజా, నరసింహులు, రాము, నరసప్ప, గోపాల్,నాగరాజు, హనుమంతు, ఖాదర్, విష్ణు,మోహన్ పాల్గొన్నారు

# అజ్ఞాతంలోకి కొడాలి నాని..?

**విజయవాడ, ఉదయం న్యూస్**





వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత ఎవరికీ అందుబాటులో లేని కొడాలి నానిఫోన్లు కూడా స్విచాఫ్ చేసుకున్నట్లు సమాచారం.వంశీ అరెస్ట్ తర్వాత టార్గెట్ కొడాలి నాని అంటూ వార్తలు రావడంతో ఆ భయంతోనే అజ్ఞాతంలోకి వెళ్లారంటూ ప్రచారం.ఇప్పటికే గుడివాడలో కొడాలి నానిపై మూడు కేసులు తాజాగా లిక్కర్ కుంభకోణంపై ప్రారంభమైన విచారణ.

# కంటి చూపు పదిలం:

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



వైద్యాధికారిని దివ్య:శిరివెళ్ళ:- సోమవారం నాడు స్థానిక పిహెచ్సి పరిధిలోని దృష్టిలోపం గల 153 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి కృష్ణమోహన్ రెడ్డి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని దృష్టిలోపం గల విద్యార్థిని విద్యార్థులను గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేయడము జరిగిందని తెలిపారుఈ సందర్భంగా వైద్యాధికారులు దివ్య మరియు కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు దృష్టిలోపములు ఏర్పడకుండా ఉండాలంటే చదువుకునే పుస్తకములను 25 నుంచి 30 సెంటీమీటర్ల వరకు వ్యత్యాసంలో మాత్రమే మంచి వెలుతురులో చదువుకొనవలెనని తెలిపారు. దృష్టిలోపం గల పిల్లలు కంటి అద్దాలు వాడుతూ కంటిచూపులు పదిలంగా ఉంచుకోవా లన్నారు.సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా ఆండ్రాయిడ్ సెల్ ఫోన్స్ గాడ్జెట్స్ ఎలక్ట్రానిక్ టీవీ పరికరాలను ఎక్కువసేపు చూడరాదని ముఖ్యముగా పోషక విలువలు కలిగిన ఆకుపచ్చని ఆకుకూరలను ఆహారంగా తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఇస్రాత్ బేగం కేజీబీవీ ప్రిన్సిపల్ జ్యోతి మరియు ఆరోగ్యసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని

**జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నరేగాలో చేపట్టిన సిసి రోడ్లు డ్రైనేజీలు గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతి పై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగ్రవాల్ తో కలిసి డిఆర్డిఓ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన సిసి రోడ్లు, మరుగుదొడ్లు గ్రామపంచాయతీ పవనాలు అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబి రికార్డ్ చేయాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిని వెంటనే ప్రారంభించి వారం రోజుల్లోగా నిర్మాణ ప్రగతిని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, డిఇలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రాయచోటి, ఫిబ్రవరి 16:

(ఉదయం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపెద్ద వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని అజయ్ కన్వెన్షన్ హాల్ నందు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహాసభకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు బీసీల పక్షపాతిగా బీసీల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. గత మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు బీసీల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు.

బీసీల సహాయ సహకారాల వల్ల కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలలో ఘన విజయం సాధించిందన్నారు.

రాబోయే రోజులలో బీసీలకు ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని రాయచోటి నియోజకవర్గం లో జరిగే ప్రతి కార్యక్రమంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీ గర్జన ఏర్పాటు చేసి వారి హక్కులు వారి పోరాటాలకు విశేష




కృషి చేయడం జరిగిందన్నారు.

గత ఐదు సంవత్సరాలు పరిపాలన చేసిన వైఎస్ఆర్ ప్రభుత్వం బీసీలకు ఎటువంటి గుర్తింపు ఇవ్వకుండా వారిని వాడుకొని వదిలేయడం జరిగిందన్నారు .నియోజకవర్గంలోని బీసీలు తమ మీద చూపిన అభిమానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. బీసీల సంక్షేమానికి కృషి చేసే ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం లోని బీసీ నాయకులు, వివిధ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధ్యతలకు న్యాయం చేయాలన్నారు.

జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారురాయచోటి పట్టణంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని తిరుపతి నాయుడు కాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాయచోటి పట్టణంలో గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు పనిచేయాలన్నారు.

పట్టణంలో లో-విద్యుత్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించి గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ శాఖ అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు.

పట్టణంలో ఎక్కడ కూడా లో-విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం, చిన్నమండెం టౌన్ లో 38.50 లక్షలు, దేవగుడిపల్లి గ్రామం, జల్లావాండ్లపల్లెలో 12.50 లక్షలతో మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్%

%బీసీ గర్జన పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## వృక్షారచనతో కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు.కేక్ కట్ చేసి కె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .



ఉదయం న్యూస్ వనపర్తి.

తెలంగాణ రాష్ట్ర సాధకులు,మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా జరిగాయి. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంచి అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో హరితహారంలో బాగంగా వృక్షార్చనా చేపట్టడం జరిగింది. అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్,బి.లక్ష్మయ్య,కురుమూర్తి యాదవ్, నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్ కంచె.రవి, ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్,రమేష్ నాయక్,గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి,ఇమ్రాన్,సూర్యవంశపు .గిరి,హేమంత్ ముదిరాజ్, జోహేబ్ హుస్సేన్,చిట్యాల.రాము,సునీల్ వాల్మీకి, ఆరీఫ్,%వా.ఖ%.పాషాకవితా నాయక్,బండారు.శ్వేత,బాగ్యరాజ్, జానం పేట.శ్రీను,క్రాంతి కుమార్,రామస్వామి,వజ్రాల .రమేష్, ఇంతియాజ్, శివ లక్ష్మణ్,అలీం, భాను తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి కె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి . విద్యార్థి,సోషల్ మీడియా ప్రతినిధులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి,యువజన,సోషల్ మీడియా ప్రతినిధులు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అలాంటి అధికారులు ఇప్పుడు కనిపించడంలేదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమం లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి.అప్పట్లో అధికారులు నేతలకు దిశానిర్దేశం చేసేవారని వెల్లడి తప్పులు చేద్దాం అని చెప్పేవాళ్లే ఎక్కువయ్యారని చమత్కారం,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం. గోపాలకృష్ణ రాసిన లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ గా, మండలి సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు సీఎంగా అనేకమంది అధికారులను చూస్తూ వస్తున్నానని తెలిపారు. అప్పట్లో అధికారులు ప్రజల మధ్యనే గడిపేవారని అన్నారు. ప్రజాసేవ దిశగా నాయకులకు ఆ అధికారులు దిశానిర్దేశం చేసేవారని వివరించారు.

ప్రజలను ఆనందింపజేసేందుకు నేతలు అనేక హామీలు ఇస్తుంటారని, కానీ ఆ హామీల సాధ్యాసాధ్యాలు, లోటు పాట్లను వివరించి నేతలను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అలాంటి అధికారులు కనిపించడం లేదని విచారం వ్యక్తం చేశారు.

తప్పు చేయొద్దు అని చెప్పే వాళ్లకంటే. మూడు తప్పులు చేద్దాం అని చెప్పేవారే ఎక్కువగా ఉన్నారని సరదాగా వ్యాఖ్యానించారు. కొత్త అధికారులు సీనియర్లను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. అధికారులు ఏసీ గదుల్లో ఉంటే పాలన ముందుకు వెళ్లదని అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని హితవు పలికారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తూ చర్యలు తీసుకోండి.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్

గంజాయి కేసుల్లో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచుతూ గంజాయి కిట్లతో తనిఖీలు చేయాలి

వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

జిల్లా పోలీస్ కార్యక్రమంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపి కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేరం జరిగిన ఘటనా స్థలపరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ,కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు తీసుకోవలసిన చర్యల పై అధికారులకు సూచనలు చేసిన ఎస్పి

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక త్రవ్వకలు, రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ఇసుక ను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని అధికారులను అదేశించారు. జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారియెక్క కదలికలు గమనిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గంజాయి కిట్ల సహాయాంతో తనిఖీలు నిర్వహించి తనిఖీల్లో పాజిటివ్ వస్తే కేసులు నమోదు చేస్తూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు.

లాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించలని, నేరాల నియంత్రణ కోసం సాంకేతిక పరిజ్ఞానం వినియెగించుకోవాలని అధికారులకు సూచించారు.

అటవీ జంతువులను వేటాడే వారిపై నిఘా కఠినతరం చేయాలని, తరచు జంతువుల వేటకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. కుల పంచాయతీ పేరుతో కుల బహిష్కరణకు పాల్పడుతే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్సై ఐ లు మారుతి, అశోక్, ప్రశాంత్ రెడ్డి,పృథ్వీందర్ గౌడ్,ప్రేమనందం, ఐటి కోర్ ఎస్సై కిరణ్, డిసిర్బీ ఎస్సై జ్యోతి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈసారి సెగలే!

ఉదయం న్యూస్



ఈ వేసవిలో ఎండ తీవ్రంగా ఉంటుందని, ఉష్ణోగ్రతలు గత రికార్డులను తిరగరాసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేడి సంవత్సరంగా గత ఏడాది నమోదైందని, ఈ ఏడాది కూడా ఉష్ణోగ్రతల్లో కొత్త రికార్డుల నమోదుకు అవకాశాలున్నాయని అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో వస్తున్న మార్పులే ఇందుకు కారణమని చెబుతున్నారు.

## సీఎం తీరును చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో తెలియని పరిస్థితి..? కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్




కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ముఖ్యమంత్రిగా ఉంటూ ఐఏఎస్ లను ఒక్క తప్పు చేయాలని అంటారా అవినీతి చేయొద్దు. తప్పులు చేయకుండా చూడాల్సిన ముఖ్యమంత్రే దిగజారి మాట్లాడతారా, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కొంటోందిబీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్, నిరుద్యోగులకు 56 వేల నిరుద్యోగ భ్రుతి2 లక్షల ఉద్యోగాల బాకీ, ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు బాకీ 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి స్కూటీ బాకీ. ప్రతి టీచర్లుసహా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి 4 డీఏలు బాకీ. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రెండో పీఆర్సీ బాకీ ప్రతి విద్యార్థికి, కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయంబర్స్ మెంట్ బాకీ ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీం బాకీ. జీపీఎఫ్ లో దాచుకున్న డబ్బులు కూడా బాకీ మేధావులారా. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది.

ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేదాకాప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీదే బీఆర్ఎస్ పనైపోయింది అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేక పోయింది.

కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది,

క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారు.

ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు?

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా ఇప్పటికైనా స్పందించండి.

## కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది:మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి. మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలి. కామారెడ్డి డిక్లరేషన్ అమలు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్ధత చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చు. దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగింది. తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయనున్నారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారు %https://seeepsurvey.cgg.gov .in% ద్వారా తమ సమాచారాన్ని ఇవ్వవచ్చు. కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదు. వారు తప్పనిసరిగా ఈ సర్వే లో పాల్గొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి. అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలి. ఎక్కడెక్కడ కుల సర్వే లో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలి వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్న.

## బీసీ హాస్టల్లో బువ్వ అడుగుతే బూతు పురాణం

### గాడిద కు పుట్టారా అంటు అసభ్య పదజాలం..?




శ్రీ సత్య సాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం
ఉదయం న్యూస్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సవితమ్మ నియోజకవర్గం బీసీ వెల్ఫేర్ హాస్టల్ పిల్లలు ఆకలి ఆర్తనాదాల్లో,

బువ్వ అడుగుతే బుతూ పురణమా అంటు సోషియల్ మీడియాలో వీడియోలు వైరల్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లితండ్రులు. మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం మందలపల్లి గ్రామంలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థి చంప పగలగొట్టిన వర్కర్. మెను ప్రకారం గుడ్డు అడిగినందుకు నానా మాటలు మాట్లాడి,దుర్భాషలాడి వర్కర్ నాగేంద్ర. విద్యార్థులు కొట్టే హక్కు ఎవరిచ్చారు వర్కర్లకు అంటు విద్యార్థులు కన్నీటి మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన సోషియల్ మీడియాలో వైరల్ కావడంతో పలు సంఘాలు ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా వారం రోజుల కావస్తున్న నిద్ర వ్యవస్థలో సత్యసాయి జిల్లా కలెక్టర్, మరియు మంత్రీ వర్యలు. జిల్లా వ్యాప్తంగా ఈ ఘటన పై పెద్ద సంఖ్యలో స్పందిస్తున్నారు. దీని పై చర్యలు తీసుకోలేదో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాము అని పలు సంఘాలు ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నారు. బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ గురించీ సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి.

## పిల్లలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చదువుకోడానికి ఎన్నో అవకాశాలు ఇస్తున్నారు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ...



జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణం లోని గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ పిల్లలకు ముఖ్యంగా కంటి చూపు కనిపించిగాపోవడానికి కారణాలు ఎక్కువగా సెల్ ఫోన్స్ చూడడమే. అలాగే పిల్లలు బయట ఆడుకున్న తర్వాత చేతులు శుభ్రపరుచుకోకుండా కళ్ళు నొప్పుకోవడం వలన ఆ డస్ట్ వల్ల కూడా కంటిచూపు సమస్యలు ఎక్కువగా రావో చ్చు...పిల్లలందరికీ నేను ఒకటే చెప్తున్నాను మీ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొని మీ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...పిల్లలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చదువుకోడానికి ఎన్నో అవకాశాలు ఇస్తున్నారు అవన్నీ ఉపయోగించుకొని పిల్లలందరూ మంచి స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...కంటిచూపుకు సంబంధించి ఆళ్లగడ్డ తాలూకాలో 11200 మందికి కంటి చూపు వైద్య పరీక్షలు చేయగా 514 మందికి ఈ అద్దాల పంపిణీ చేయడం జరిగింది...

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మల్లన్న హుండీల లెక్కింపు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



సోమవారం రోజు 17.02.2025 జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.2,18,94,668/- నగదు రాబడిగా లభించింది. ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 17 రోజులలో (31.012025 నుండి 16.02.2025 వరకు) సమర్పించడం జరిగింది.

ఈ నగదుతో పాటు 152 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారం, 2కేజీల 150 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు 423, మలేషియా రింగిట్స్ 108, యూకే ఫౌండ్స్ %-% 20, సింగపూర్ డాలర్లు -10, జింబాబే క్వచ్చాస్ 120, కెనడా డాలర్లు - 50, సౌదీ అరేబియా రియాల్స్ 20, థాయిలాండ్ భట్స్ %-% 20 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్

**ఉదయం న్యూస్ : నంద్యాల**



జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామ పంచాయతీ యందు స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ భాగంగ గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు మెంబర్లు, ఆధ్వర్యంలో పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. PHC దగ్గర పరిసరాలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమనికి శ్రీధర్ రెడ్డి %ణ (ఱ=ఱూ%)., సుబ్రమణ్యం శర్మ (%m.p.d.o%),రంగనాయక్ EO (PR&RD)వూ ధ్ ం రి %AE(RWS%). పంచాయతీ కార్య దర్శి, సచివాలయం సిబ్బంది, Apm. వెలుగు, IKP లీడర్లు, ఆశవర్కర్లు, గ్రామపారిశుధ్య కార్మికులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను చేసి ప్రజలందరికీ పరిసరాలు శుభ్రంగ ఉంచుకోవాలాని తడి చెత్త, పొడి చెత్త, ను వేరు చేసి మీ ఇంటికి వచ్చే చెత్త బండి కార్మికులకు అందజేయాలనీ గ్రామ ప్రజలకు తెలిపారు.

# కెసిఆర్ ఓటమితో మొదలైన ప్రస్థానం తెలంగాణ గొంతుకగా ఎలా ఎదిగింది

**చింతమడక చిన్నోడి జీవితంలో ముఖ్య ఘట్టాలు..!**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గెలుపు ఓటమి అవమానాలు పొగడ్తలు అంతా అయిపోయిందని అనుకునే సమయంలో నిప్పురవ్వలా తిరిగి పైకి లేచే తత్వం కేసీఆర్. ఈ మూడు అక్షరాలను తెలంగాణ ప్రజలు అంత సులభంగా మర్చిపోలేరు.

ఫిబ్రవరి 17వ తేదీ కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవితంలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలు, ఆసక్తికర విషయాలు మీకోసం:

1954 ఫిబ్రవరి 17వ తేదీన కల్వకుంట్ల రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు ప్రస్తుత సిద్ధిపేట జిల్లా చింతమడక గ్రామంలో జన్మించారు కల్వకుంట్ల చంద్రశేఖరావు. నిజానికి కేసీఆర్ పూర్వీకులది సిరిసిల్ల జిల్లా నర్మాలా. అయితే అక్కడ మానేరు నదిపై నిర్మించిన జలాశయం కారణంగా భూమిని కోల్పోయిన కేసీఆర్ కుటుంబం, పరిహారం తీసుకుని చింతమడకలో స్థిరపడ్డారు. కేసీఆర్ ప్రాథమిక విద్యాభ్యాసం అంతా దుబ్బాకలో జరిగింది. దుబ్బాకలో గురువుల దగ్గర ఉండి విద్యనభ్యసించారు కేసీఆర్.

ఆ తర్వాత హైస్కూల్లో చదువు కోసం కేసీఆర్ సిద్ధిపేట వెళ్లారు. అక్కడ హై స్కూల్ విద్యను పూర్తి చేశారు. 1969లో 14 ఏళ్ల వయసులో ఉన్నప్పుడే ఆయనకు శోభతతో వివాహం జరిగింది. వివాహం తర్వాత సిద్ధిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చరిత్ర, రాజనీతి శాస్త్రం, తెలుగు సాహిత్యంలో బీఏ పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచే కేసీఆర్‌కు నాయకత్వ లక్షణాలు, రాజకీయంపై ఆసక్తి ఉండేది.

ఓటమితో మొదలైన ప్రారంభం:

ఇంటర్ చదువుతున్న సమయంలోనే సంజయ్ గాంధీ స్థాపించిన యూత్ కాంగ్రెస్‌లో చేరాడు. డిగ్రీలో కేసీఆర్ విద్యార్థి నాయకుడిగా ఉండేవాడు. విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా తొలిసారి పోటీ చేసిన కేసీఆర్ ఓటమి పాలయ్యాడు. అయితే ఆ ఓటమి రాజకీయాల్లోకి రావాలన్న కేసీఆర్ ఆశను ఏమాత్రం తగ్గించలేదు. రెట్టించిన ఉత్సాహంతో దూసుకెళ్లారు. ఈ క్రమంలోనే ఎ. మదన్ మోహన్‌తో కేసీఆర్ కు పరిచయం ఏర్పడింది. డిగ్రీ పూర్తి కాగానే మదన్ మోహన్ దగ్గర శిష్యుడిగా చేరాడు. మదన్ మోహన్‌తో ఏర్పడ్డ సానిహిత్యమే కేసీఆర్‌లో తెలంగాణ పై ఆసక్తి మొదలైంది. 1978లో వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో మదన్ మోహన్ తరఫున కేసీఆర్ ప్రచారాలు చేపట్టారు. ఆ సమయంలో ఆయన ప్రసంగాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఆకర్షితులయ్యారు. 1980లో సంజయ్ గాంధీ మరణం తర్వాత కేసీఆర్‌కి ఏం చేయాలో అర్థం కాలేదు.

సుమారు 13 ఏళ్ల పాటు కాంగ్రెస్‌లో ఉన్న కేసీఆర్ 1983లో ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేయగా ఆ పార్టీలో చేరారు. కేసీఆర్ లోని నాయకత్వ లక్షణాలు చూసిన ఎన్టీఆర్ 1983లో తొలిసారి సిద్ధిపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. అయితే కేసీఆర్ తన గురువు మదన్‌మోహన్ పై పోటీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నికల్లో మదన్ మోహన్ పై కేవలం 877 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 1985లో సిద్ధిపేట నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి టి. మహేందర్‌రెడ్డి పై విజయం సాధించారు. ఆ తర్వా 1987-88 మధ్యలో రాష్ట్ర సహాయ మంత్రిగా పనిచేశారు. కరువు నియంత్రణ మంత్రిత్వశాఖ మంత్రిగా 1988-89 మధ్యలో పనిచేశారు. 1989 నుంచి 1993 వరకు టీడీపీ మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. 1989లో సిద్ధిపేట నియోజకర్గం నుంచి గెలుపొందారు. 1992లో పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీకి చైర్మన్‌గా ఏడాది పాటు వ్యవహరించారు. 1993లో ఏడాది పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1995 నుంచి 96 వరకు పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. 1997 నుంచి 2000 వరకు రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు.

మలుపు తిప్పిన సంఘటనలు:

కేసీఆర్ రాజకీయ జీవితాన్ని 1999 సంవత్సరం మలుపు తిప్పిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 1999లో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో టీడీపీ మరోసారి అధికారంలోకి వచ్చింది. ఈ సమయంలోనే చంద్రబాబు సీబీఐ మాజీ డైరెక్టర్ విజయరామరావు టీడీపీలో చేరారు. 1999 ఎన్నికల్లో విజయరామరావు ఖైరతాబాద్ నుంచి విజయం సాధించారు. ఆ సమయంలో చంద్రబాబు విజయరామరావుకు మంత్రి వర్గంలో స్థానం కల్పించి కేసీఆర్‌కు డిప్యూటీ స్పీకర్‌గా పదవి ఇచ్చారు.

ఈ కారణంగానే కేసీఆర్ టీడీపీకి రాజీనామా చేశారని చెబుతుంటారు. అయితే కేసీఆర్ మాత్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ పార్టీ నేతలు చెబుతారు. 1991 నుంచి 2001 వరకు డిప్యూటీ స్పీకర్‌గా సేవలందించిన కేసీఆర్. 2001లో టీడీపీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారు. 2003లో న్యూ స్టేట్స్ నేషనల్ ఫ్రంట్ కన్వీనర్‌గా సేవలందించారు. 2004లో 14వ లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి గెలుపొంది తొలిసారి ఢిల్లీకి వెళ్లారు.

# కౌతాళంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు :

**కౌతాళం ఉదయం న్యూస్ :**




స్వచ్ఛంద సేవా సంస్థ హైద్రాబాద్ వారి తరఫున మహిళలకు కుట్టు యంత్ర శిక్షణ కేంద్రం కౌతాళం మండలంలో ఏర్పాటు చేయడం జరిగినదని నిర్వాహకులు హెచ్. కే.ప్రకాష్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి ,కుల మతాలు బేధాలు లేకుండా ప్రతి ఒక్క అర్హులైన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. శిక్షణ పొందడానికి 18 సంవత్సరాల పైబడినవారు,కనీస విద్యార్హత ఐదవ తరగతి పొందినవారు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ మాస్టర్ కె.వలి సాబ్ ( సినియర్ లేడీస్ టైలర్ స్పెషలిస్ట్) సహాయకులు నరసప్ప ,యోబు ,సురేష్ బాబు, రాజు ,మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త సమ్మె ఒప్పందాల హామీలకు జీవోలు జారీ చేయాలి.







**అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26,000/- ఇవ్వాలి.**

**సమస్యల పరిష్కారానికై సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా.**

**సిడిపిఓకి వినతి పత్రం సమర్పించిన యూనియన్ నాయకులు.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం 42 రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాల హామీలకు జీవోలు జారీ చేయాలని మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఓ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె .లక్ష్మీదేవి గారు మాట్లాడుతూ...... అంగన్వాడి,మినీ అంగన్వాడీ, హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం ,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని ,కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని,అటువంటి వర్కర్లకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- రూ, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 05 లక్షలు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ,మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయాలని, మెనూ చార్జీలను పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని, అంగన్వాడి వర్కర్లను ఎఫ్ఆర్ఎస్ విధానం నుండి మినహాయించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్లకు ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామన్న ముఖ్యమంత్రి గారి మాటను నిలబెట్టుకోవాలని, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బద్వేల్ ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోయిన అంగన్వాడీ వర్కర్స్ యొక్క వేతనాలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, నూతన పోషన్ ట్రాకర్ యాప్ ను రద్దు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య, విద్య, పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ గత సంవత్సరం 42 రోజులపాటు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె సందర్భంగా ఆనాడు సమస్యలన్నిటిని పరిష్కారం చేస్తామని వ్రాతపూర్వకంగా ఒప్పందం చేసుకొని నేటికీ ఏడాది పూర్తయినప్పటికీ హామీలకు సంబంధించిన జీవోలను జారీ చేయడంలో నూతన కూటమి ప్రభుత్వం జాప్యం చేయడం తగదని ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలను ప్రారంభించాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో రాష్ట్ర వ్యాప్త పోరాటం నిర్వహిస్తామని

ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, పట్టణ నాయకులు సగిలి రాయప్ప, గంప సుబ్బారాయుడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం షరీఫ్ అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషిని ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు సత్యవతి, కళావతి, విజయమ్మ, తులసమ్మ, వెంకట నరసమ్మ, వసంతమ్మ, శ్రీలత, లీలావతి, కళావతి, కృష్ణవేణి, ప్రవీణ, ఉమాదేవి, లక్ష్మీ నరసమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించిన ఎమ్మెల్యే

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



ఆత్మకూరు : గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని నేడు అనగా సోమవారం ఉదయం వెలగపూడి లోని క్యాంప్ కార్యాలయం నందు గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు కలిసి పలు నియోజకవర్గ అభివృద్ధి పనులు, సమస్యలను సిఎం గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ప్రధానంగా నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు అంశాలపై ముఖ్యమంత్రి గారితో ఎమ్మెల్యే గారు చర్చించడం జరిగింది. శివభాష్యం సాగర్ ప్రాజెక్టు, శ్రీ బుడ్డా వెంగళరెడ్డి సాగర్ సిద్దాపురం ఎత్తిపోతల పథకం నుంచి ఇందిరేశ్వరం, కృష్ణాపురం, శ్రీపతిరావు పేట మరియు వెంకటాపురం గ్రామాలకు ప్రత్యేక కెనాల్ ఏర్పాటు చేసి సుమారు 5446 ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు, ప్రాజెక్టు ప్రధాన కాలువల లైనింగ్ మరియు పంప్ హౌస్ అండర్ గ్రౌండ్ కేబుల్ తరచూ సమస్యలు తలెత్తుతుండడంతో ఓవర్ హెడ్ కేబుల్ లైన్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు అందజేయం జరిగింది. అలాగే ఆత్మకూరు మున్సిపాలిటీ త్రాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన నాన్ అమృత్ స్కీం పనుల గురించి, కేసి కెనాల్ లైనింగ్, సిద్దాపురం ఎత్తిపోతల పథకం వద్ద ఎన్టీఆర్ స్మృతి వనం ఏర్పాటు తదితర అంశాలపై సిఎం గారితో చర్చించడం జరిగింది. ఇందుకు గౌరవ సిఎం చంద్రబాబు నాయుడు గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారితో పాటు శ్రీశైలం మండల ఇంచార్జీ వై.యుగంధర్ రెడ్డి అన్నారు.

# కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు: ఈటల రాజేందర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్ధిపేట జిల్లా పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోదీకి ప్రజలు అధికారం కట్టబెట్టారని ప్రతిపక్షాల తీరు పార్లమెంటులో విచిత్రంగా ఉందని ప్రజానీకం అంతా ఒకటే భావనతో అన్నారని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా, గజ్వేల్ పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా, బలంగా ఉండాలన్నా, ప్రపంచంలో దేశం సగౌరవంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలనేది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 44 శాతం వస్తే.. బీజేపీకి 30 శాతం ఓట్లు వచ్చాయన్నారు.

ఇప్పుడు తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలో నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాండవిస్తోందని, ప్రపంచం లో 11 వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్ మోదీ కృషితో 5 వ స్థానానికి వచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించే విధంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 4 లక్షల కోట్లు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచాన్నే శాసించే అమెరికా అధ్యక్షుడు, అమెరికాలో మోదీని సన్మానించిన విషయం చూసామన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు అసహ్యించుకోడానికి 9 సంవత్సరాలు పడితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకోడానికి 9 నెలలు పట్టిందన్నారు.

కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు.

కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారని, కాంగ్రెస్ పార్టీని కానీ కేసీఆర్‌ను కానీ ప్రజలు నమ్మే విధంగా లేరని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందే కేసీఆర్ అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ నిలదీయడం ఎంటన్నారు. కాళేశ్వరంపై అధికారులను ప్రశ్నిస్తే కేసీఆర్ చెప్పినట్లే చేసామని చెబుతున్నారు. కేంద్రంలో 70 మందికి పైగా మంత్రులు ఉంటే.. అందులో 30 మందికి పైగా బీసీలే ఉన్నారని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

# ప్రమాదవశత్తు ఎలక్ట్రికల్ షాప్ దగ్ధం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే. పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి గారి ఎలక్ట్రికల్ షాప్ ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో రోడ్డుపై నిద్రిస్తున్న చిరు వ్యాపారస్తులు సమయంలో షాపులో నుంచి పొగలు వస్తుండటంతో ఓనర్లకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు వెంటనే ఓనర్లు ఫైరింజన్కు సమాచారం ఇవ్వగా వారు వెంటనే అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. అప్పటికే షాపులోఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు, పీవీసీ పైపులు, తదితర సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. షాపు వెనకాలే ఓనర్ ఫ్యామిలీ ఉండటంతో యుగంధర్ రెడ్డి స్థానికుల సహకారంతో నిచ్చెన సాయంతో వారిని బయటికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది సమయానికి రావడంతో మంటల వ్యాప్తికి అడ్డుకట్ట పడింది. లేదంటే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించి భారీ ఆస్తి నష్టం జరిగేది. 3 రోజుల క్రితమే షాపులో కొత్త స్టాకు పెట్టినట్లు ఓనర్ తెలిపారు. సుమారు రూ. 40 లక్షల నుంచి రూ.50 లక్షల దాకా నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేశారు. వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రభుత్వ పరంగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు.

# ఇకపై యూపీఐ లిమిట్ రూ.5 లక్షలు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్థవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల




మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియ రీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది.

రూ.5 లక్షలకు యూపీఐ లిమిట్ పెంపు

ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటా మని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటులోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# సీనియర్ సిటిజన్లకు శుభవార్త.. వాటిపై ట్యాక్స్ లిమిట్ పెంపు..



కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు పలు ప్రయోజనాలు ప్రకటించింది. పొదుపు పెట్టుబడులపై ట్యాక్స్ పరిమితిని రూ.1 లక్షకు పెంచడంతో పాటు పలు కీలక నిర్ణయాలు ఉన్నాయి. దీంతో సీనియర్ల చేతిలో ఎక్కువ డబ్బు మిగలనుంది.

ఈనెల తొలిరోజున ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక మార్పులను ప్రకటించారు. అందులో అత్యంత కీలకమైనది కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం. ఈ నిర్ణయం ప్రజల వినియోగ సామర్థ్యాన్ని, పొదుపును పెంచుతుందని కేంద్రం చెబుతోంది. అలాగే 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఈసారి బడ్జెట్‌లో పలు ప్రయోజనాలు కల్పించారు. వారికి పన్ను ప్రయోజనాలు కల్పించారు. వివిధ అంశాలకు సంబంధించిన పన్ను పరిమితులను పెంచి భారీ ఊరట కల్పించారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే సీనియర్ సిటిజన్లకు అదిరే శుభవార్త అందించింది కేంద్రం. డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై మూలం వద్ద పన్ను రూ.50 వేలు దాటితే 10 శాతంగా ఉండగా దానిని ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.1 లక్షకు పెంచుతున్న ట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటి గ్యారెంటీ రిటర్న్ ఇచ్చే పెట్టుబడులు పెట్టే సీనియర్లకు ఈ నిర్ణయం బిగ్ రిలీఫ్ ఇస్తుందని చెప్పవచ్చు. అలాగే బడ్జెట్ 2025లో అద్దె ఆదాయంపై వార్షిక టీడీఎస్ పరిమితిని సైతం పెంచారు. ప్రస్తుతం అద్దె ఆదాయం రూ.2.40 లక్షలు దాటితే టీడీఎస్ వర్తిస్తుండగా.. దానిని ఒక్కసారిగీ రూ.6 లక్షలకు పెంచారు. దీంతో రిటైర్మెంట్ తర్వాత అద్దె ఆదాయంపై ఆధారపడి జీవిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పవచ్చు. సాధారణంగా లిమిట్ దాటిన తర్వాత అద్దె చెల్లింపులై టెనెంట్లు 10 శాతం టీడీఎస్ తగ్గించి రెంట్ పే చేస్తారు.

ఇప్పుడు రూ.6 లక్షల వరకు పరిమితి ఇవ్వడంతో 10 శాతం ట్యాక్స్ సీనియర్ సిటిజన్ల చేతికి అందనుంది. వారికి ఆర్థిక భరోసా కలగనుంది. ఫైనాన్స్ బిల్ 2025 పరిధిలోని టీడీఎస్, టీసీఎస్‌లో మార్పులు చేయడం ద్వారా ట్యాక్స్ పేయర్లకు మేలు జరుగుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. విదేశీ విద్య కోసం పంపించే డబ్బులపై టీసీఎస్ ఎత్తివేయడం విద్యార్థుల తల్లిదండ్రులపై భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విదేశాల్లో చదువుల కోసం పిల్లలకు డబ్బులు పంపించే అవకాశం లభిస్తుందని చెప్పారు. వడ్డీ ఆదాయం, డివిడెండ్ ఆదాయాలపై సీనియర్ సిటిజన్లకు టీడీఎస్ పరిమితిని రెండింతలు చేశారు.

రెంటు ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.6 లక్షలకు పెంచారు. సీనియర్ సిటిజన్లకు అందించిన ముఖ్యమైన ప్రయోజనాల్లో వ్యక్తిగత ఆదాయపు పన్ను సైతం ఉంటుంది. ఆదాయపు పన్ను పరిమితిని కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షలకు పెంచడం సీనియర్ సిటిజన్ ట్యాక్స్ పేయర్లకు భారీ ఊరట కల్పించనుంది. అలాగే నేషనల్ సేవింగ్స్ స్కీమ్ విత్ డ్రాలపైనా ట్యాక్స్ మినహాయింపులు కల్పించారు. ఇది ట్యాక్స్ లయబిలిటీ సమస్య లేకుండా ఎక్కువ ఆదాయం అందుకునేందుకు దోహదపడుతుంది. అలాగే దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహిస్తుంది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం భారీ ఊరట కల్పిస్తుంది.

# ఐటీ విభాగం ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు



వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపులు కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ క్రమంలో కొత్త పన్ను విధానంపై కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ రవి అగర్వాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై 90 శాతం మంది ట్యాక్స్ పేయర్లు కొత్త విధానంలోకి మారతారని అంచనా వేశారు.

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు భారీ ఉపశమనం కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది కేంద్రం.

ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానాన్ని మరింత ఉన్నతీకరించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ రవి అగర్వాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

90 శాతానికిపైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారిపోతారని అంచనా వేశారు. ఇప్పటికే పాత పన్ను విధానం నుంచి కొత్త విధానంలోకి 75 శాతం మంది ట్యాక్స్ పేయర్లు మారిపోయారని తెలిపారు.

'కొత్త పన్ను విధానంలో ఎలాంటి తగ్గింపులు, మినహాయింపులు ఉండవు. దీంతో ట్యాక్స్ నిపుణుల అవసరం లేకుండానే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు.

సాధారణ పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం వెల్లడించేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు. ఐటీఆర్- 1 ఫామ్ ద్వారా ముందుగానే వారి ఆదాయ వివరాలు, టీడీఎస్ వంటివి నమోదై ఉంటాయి.' అని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు.

ఐటీఆర్-యూలతో రూ.8,500 కోట్లు

గత సంవత్సరం 90 వేల మంది ట్యాక్స్ పేయర్లు తప్పుడు లేదా బోగస్ మినహాయింపులు క్లెయిమ్ చేస్తూ రిటర్నులు దాఖలు చేశారని రవి అగర్వాల్ తెలిపారు. ఆ తర్వాత సవరించిన రిటర్నులు సమర్పించి రూ.1000 కోట్ల వరకు పన్ను చెల్లించారని పేర్కొన్నారు. 90 లక్షల మంది ఐటీఆర్-యూ (అప్‌డేటెడ్ ఐటీఆర్)లు సమర్పించడంతో ప్రభుత్వానికి రూ.8500 కోట్లు పన్నులు వచ్చాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా హ్యూమన్ ఇంటెలిజెన్స్ వినియోగించడం ద్వారా వివిధ రకాల డేటాను ఎలక్ట్రానిక్ పద్ధతిలో విశ్లేషించడం ద్వారా ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారుల పూర్తి సమచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.

బోగస్ తగ్గింపు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తే దొరికిపోతారని హెచ్చరించారు సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్. సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది సరైన వివరాలు నమోదు చేస్తున్నారని, దీంతో ఎక్కువ మంది ఐటీ రిటర్నులను స్క్రూటినీ చేయాల్సిన అవసరం రావడం లేదని తెలిపారు.

ఏఐ సహా అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు నొక్కి చెప్పారు. ట్యాక్స్ పేయర్లు జాగ్రత్తగా అన్ని ఆదాయాల వివరాలు వెల్లడించాలన్నారు.

# నిత్యం నరకం చూస్తున్న విద్యార్థినులు!

ప్రయాణ ప్రాంగణాలు, రైల్వే స్టేషన్లు వంటి పబ్లిక్ ప్లేసుల్లో టాయిలెట్లు, బాత్రూంలు దారుణంగా ఉండడం గురించి మన అందరికీ తెలిసిందే. కానీ అంతకు మించిన స్థాయిలో నీచంగా ఉన్నాయి ఓ సర్కారు హాస్టల్లో. అక్కడుండేదంతా అమ్మాయిలే కాగా.. ఏ ఒక్క బాత్రూంకు కూడా తలుపులు లేవు. కనీసం పరిశుభ్రంగా కూడా లేవు. ఈ విషయంపై విద్యార్థినులు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా లాభం లేకపోగా.. ఎట్టకేలకు ఓ అధికారి చర్యలు చేపట్టారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఉన్నా లేకపోయినా.. పెద్ద పెద్ద భవనాలు, పరిశుభ్రమైన టాయిలెట్లు మాత్రం మనకు కనిపిస్తూనే ఉంటాయి. నిర్వహణ కూడా చక్కగానే ఉంటుంది. కానీ 120 మంది విద్యార్థులు ఉంటున్న ఓ సర్కారు హాస్టల్లోని టాయిలెట్లు, బాత్రూంలకు మాత్రం తలుపులు కూడా లేవు. నిత్యం కంపు వాసన వస్తున్నా.. మూత్ర విసర్జన, మల విసర్జన, స్నానాలు చేసేటప్పుడు తోటి విద్యార్థులు చూస్తున్నా.. తప్పని సరి పరిస్థితుల్లో వారు తమ అవసరాలను తీర్చుకోవాల్సి వస్తోంది. ఈ దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటున్న ఆ విద్యార్థులు ఎవరు, ఇది ఎక్కడ జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఉత్తర కర్ణాటకలోని కొప్పల్ తాలూకా బేటగేరిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి చెందిన వసతి గృహం పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారిపోయింది. అక్కడ మొత్తంగా 120 మంది విద్యార్థినులు ఉండి చదువుకుంటుండగా.. సరిపడా బాత్రూంలు, టాయిలెట్లు లేవు. ఉన్న వాటికి కూడా అసలు తలుపులే లేవు. ఏమాత్రం పరిశుభ్రంగా లేని ఆ బాత్రూంలు, టాయిలెట్లనే ప్రస్తుతం విద్యార్థినులు వాడుకుంటున్నారు. మల, మూత్ర విసర్జనలతో పాటు స్నానాలు చేయాలన్నా తోటి విద్యార్థులకు కనిపించే పరిస్థితి.

అయినా సరే చదువుకోవాలంటే వీటన్నిటినీ తట్టుకోవాల్సి వస్తుండగా.. విద్యార్థినులు నిత్యం నరకం చూస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై అనేక సార్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి ఫిర్యాదు చేశారు. కానీ ఎలాంటి ఉపయోగమూ లేకపోవడంతో.. పైఅధికారులకు సంప్రదించారు. ఈక్రమంలోనే సమగ్ర శిక్షా విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్ హెచ్ అంజినప్ప జనవరి 16వ తేదీన సదరు పాఠశాలను తనిఖీ చేశారు. బాలికలు చెప్పినట్లుగా ఆ హాస్టల్లో నిర్వహణ సరిగ్గా లేదని.. బాత్రూంలు, టాయిలెట్లకు కనీసం తలుపులు కూడా లేవని నివేదిక ఇచ్చారు.

ముఖ్యంగా ఆ బడి ప్రధానోపాధ్యాయు రాలు నిధులు దాచుకుంటూ నిర్వహణపై పూర్తి నిర్లక్ష్యం వహిచారని తెలిపారు. ఆమె చేస్తున్న తప్పుల వల్ల పిల్లలు శిక్షను అనుభవిస్తున్నారని వివరించారు. పరిశుభ్రత లేకపోవడం వల్ల దోమలు పెరిగి అనేక మంది విద్యార్థినులు అనారోగ్యం పాలెట్లు చెప్పుకొచ్చారు. అలాగే రోజూ దుర్వాసనతో మరింత ఇబ్బంది పడుతున్నారని.. ఈ సమస్యల వల్ల కనీసం చదువుపై కూడా పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారని స్పష్టం చేశారు.

దీంతో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శ్రీశైల్ బిరిదార్ జనవరి 20వ తేదీన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి బిడాగర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వు ఇంకా అమలు కాలేదు. కానీ వెంటనే ఆమెపై చర్యలు తీసుకుని బడిని బాగు చేస్తామని అధికారులు వివరిస్తున్నారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

# మహిళకు ఎమ్మెల్యే ఫ్లయింగ్ కిస్.. కేసు నమోదు...



ఓ మహిళ పట్ల ఒక ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఆ ఎమ్మెల్యే తనకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని ఆ మహిళ ఆరోపించింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. ఆ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీగా వెళ్లిన ఆ ఎమ్మెల్యే.. ఓ మహిళను చూస్తూ అసభ్యంగా సైగలు చేశారని.. ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. 70 స్థానాల కు గానూ ఒకే విడతలో ఇవాళ ఎన్నికలు నిర్వహిస్తుండగా.. ఈనెల 8వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హోరాహో రీగా తలపడుతున్నాయి. వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ఉవ్విళ్లూరుతుండగా.. ఈసారైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ పీఠం కైవసం చేసుకునేది ఎవరు అనేది తేలాలంటే శనివారం వరకు ఆగాల్సిందే. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఓ ఆప్ ఎమ్మెల్యే తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆప్ ఎమ్మెల్యే దినేష్ మోహానియా.. ఒక మహిళ పట్ల తీవ్ర అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రచారానికి వెళ్లిన దినేష్ మోహానియా.. ఒక మహిళకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చారన్న వార్త ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలోనే రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు. దినేష్ మోహానియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతు న్నారు. ఢిల్లీలోని సంగం విహార్ నియోజక వర్గం నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దినేష్ మోహానియా.. తాజాగా మరోసారి అదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ క్రమం లోనే ఇటీవల తన నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన దినేష్ మోహానియా.. ఓ మహిళతో అనుచితంగా ప్రవర్తించడంతో పాటు ఆమెను చూస్తూ సైగలు చేసినట్లు బాధితురాలు ఆరోపించారు. ఆ తర్వాత ఆమెకు ఫ్లయింగ్ కిస్ ఇవ్వడంతో.. ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆ?గ్రహం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. ఎన్నికల ర్యాలీలో భాగంగా దినేష్ మోహానియా ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. ఆ వీడియో వైరల్ కావడంతో ఎమ్మెల్యేపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతు న్నారు. అయితే ఇలాంటి వివాదాలు దినేష్ మోహానియాకు ఇప్పుడు కొత్తేమీ కాదు. గత ఏడాది కూడా సంగం విహార్ నియోజకవర్గం లోని రోడ్డు పక్కన పండ్ల వ్యాపారితో ఆయన దురుసుగా ప్రవర్తించడంతో అతడిపై కేసు నమోదు అయింది. ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు..

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు అడుగు పెట్టనున్నారనే వార్తలు.. ఇప్పుడు భారత ఇంటెలిజెన్స్ వర్గాలను అలర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా పీఓకేలో ఏర్పాటు చేయనున్న ఓ కార్యక్ర మానికి హమాస్ సీనియ ర్ నేత ఒకరు పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇందులో హమాస్‌తోపాటు లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర సంస్థలకు చెందిన నేతలు కూడా హాజరుకానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భారత నిఘా వర్గాలు అప్రమత్తం అయ్యాయి. హమాస్ మిలిటెంట్లను అంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు.. గత కొంత కాలంగా గాజా స్ట్రిప్‌పై భీకర దాడులు జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గాజాలోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ సైన్యం.. సొరంగాల్లో దాక్కొని ఉన్న హమాస్ నేతలను వెంటపడి మరీ హతమార్చుతోంది. ఈ క్రమంలోనే హమాస్‌కు కంచుకోటగా ఉన్న




గాజాలో వారి ఆటలు సాగడం లేదు. దీంతో ఇతర ప్రాంతాలపై పట్టు సాధించేందుకు హమాస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఉగ్రవాద స్థావరాలను అడ్డాగా మారిన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ ప్రవేశించనున్నట్లు ఊహాగానాలు వెల్లువెత్తుతు న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి హమాస్ నేత హాజరవుతుం డటం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు అడుగు పెడుతున్నారనే ప్రచారం నేపథ్యంలో భారత ఇంటెలి జెన్స్ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. బుధవారం కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా.. పీవోకేలో అల్ అక్సా ఫ్లడ్స్ పేరుతో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దౌమి పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఇందులో హమాస్ సహా ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, ఇతర సీనియర్ నాయకులు కూడా పాల్గొననున్నట్లు తెలుస్తోంది. హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దౌమి ప్రసంగానికి సంబంధించి కరపత్రాలు, ఇతర మార్గాల్లో పీఓకేలో ప్రచారం చేస్తున్నారు. అయితే తన ప్రసంగంలో ఖలీద్ కద్దౌమి.. కాశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడవచ్చని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఇందుకు పీఓకేలో ఉన్న జిహాదీ సంస్థలు ఇన్నేళ్లుగా వారు చేస్తున్న పోరాటాలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. మసూద్ అజర్ సోదరుడు తల్హా సైఫ్, అస్గర్ ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు కూడా ఈ సభకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. జమ్మూ కాశ్మీర్‌పై మంగళవారం హై లెవల్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని అమిత్ షా పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం సహా పలు కీలక అంశాలపై దృష్టిసారించాలని అధికారులకు కేంద్రమంత్రి సూచించారు. కాశ్మీర్‌లో వాహనాల తనిఖీలను కూడా ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఇక గతేడాది ఆగస్ట్‌లో హమాస్ నేతలతో లష్కరే తోయిబా టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్.. ఖతార్ రాజధాని దోహాలో భేటీ అయ్యాడు. అయితే 2018లో సైఫుల్లా ఖలీద్‌ను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు ఈ సైఫుల్లా ఖలీద్ సన్నిహితుడు కావడం గమనార్హం.

# కొడుకు మూఢనమ్మకానికి తల్లి బలి!

డిజిటల్ యుగంలోనూ పలువురు మూఢ విశ్వాసాలపై నమ్మకం పెంచుకుంటున్నారు. వాటిని పక్క వారికి చెబుతూ వారు కూడా పాటించేలా చేస్తున్నారు. తాజాగా చదువుకుని ఉద్యోగం చేస్తున్న ఓ యువకుడు తల్లికి పక్షవాతం వచ్చింది. ఎవరో కిరోసిన్ తాగిస్తే పక్షవాతం నయం అవుతుంద ని చెప్పగా.. వెంటనే ఆ పని చేశాడా యువ కుడు. ఫలితంగా తల్లి ప్రాణాలు కోల్పోయింది. దీంతో తన వల్లే తల్లి చనిపోయిందంటూ సదరు యువకుడు గుండెలవిసేలా రోదిస్తు న్నారు. మధ్య ప్రదేశ్‌లోని భోపాల్ గంగా నగర్ మురికి వాడ ప్రాంతానికి చెందిన 48 ఏళ్ల మంగళ బామ్నేరేకు భర్తతో పాటు కుమారుడు ఉమేష్ బామ్నేరే ఉన్నాడు. అయితే 32 ఏళ్ల వయసు కల్గిన ఇతడు ప్రస్తుతం స్క్రాప్ డీలర్‌గా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి 28వ తేదీ రోజు మంగళ బామ్నేరేకు పక్షవా తం సోకింది. అయితే పక్కింట్లో ఉన్న పలువురు కిరోసిన్ తాగిస్తే పక్షవాతం నయం అవుతుందని చెప్పగా.. దాన్ని నమ్మాడు ఉమేష్ బామ్నేరే. వెంటనే తన తల్లికి కిరోసిన్ తాగించాడు. దీంతో మంగళ పరిస్థితి విషమించింది. విషయం గుర్తించిన ఉమేష్ వెంటనే తల్లిని స్థానికంగా ఉన్న గౌతమ్ నగర్‌లోని నారియలే?డలోని ఆస్పత్రికి తరలించాడు. కానీ ఆమె పరిస్థితి మరింత విషమించడంతో అక్కడి వైద్యులు మంగళను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో తల్లిని కాపాడుకునేందుకు ఉమేష్ వెంటనే ఎయిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే సదరు మహిల కిరోసిన్ తాగడం వల్లే ఆమె పరిస్థితి క్షీణించినట్లు గుర్తించిన వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన కమలా నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మంగళ వద్దకు వెళ్లి వాంగ్మూలం తీసుకోగా.. తన కుమారుడు ఉమేష్‌యే కిరోసిన్ తాగించినట్లు చెప్పింది. ఆపై ఉమేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా.. పక్షవాతం సోకిన వారికి కిరోసిన్ తాగిస్తే నయం అవుతుందని తనకు కొందరు చెప్పారని.. అందుకే తల్లికి కొంచెం కిరోసిన్ తాగించినట్లు వివరించాడు.



# అక్కినేని డ్రీమ్ నెరవేరాలంటే?

టాలీవుడ్ లో రూ. 100 కోట్ల క్లబ్ అనే మినిమమ్ బెంచ్ మార్క్ గా మారిపోయింది. స్టార్ హీరోలంతా ఇప్పటికే ఈ మైల్ స్టోన్ క్లబ్ లోకి చేరిపోయారు. మీడియం రేంజ్ హీరోల్లో కూడా చాలామంది వంద కోట్ల మార్క్ అందుకున్నారు. కానీ అక్కినేని హీరోలు మాత్రం ఇప్పటి వరకూ నూరు కోట్ల వసూళ్లను సాధించలేదు. కింగ్ నాగార్జున దగ్గర దాకా వచ్చి ఆగిపోతే.. నాగచైతన్య, అఖిల్ లు యాభై కోట్ల క్లబ్ తో సరిపెట్టుకున్నారు. అయితే ఇప్పుడు 'తండేల్' మూవీతో అక్కినేని హీరోల డ్రీమ్ నెరవేరబోతోంది.


యువసామ్రాట్ అక్కినేని నాగ చైతన్య హీరోగా నటించిన తాజా చిత్రం 'తండేల్'. ఫిబ్రవరి 7న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచింది. 7 రోజుల్లో రూ. 90.12 కోట్లు వసూలు చేసిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామా.. వాలెంటైన్స్ డే నాడు డీసెంట్ కలెక్షన్స్ రాబట్టింది. 'లైలా' 'బ్రహ్మా ఆనందం' లాంటి కొత్త సినిమాలు విడుదలైనా.. శుక్రవారం చైతూ మూవీ రూ.5 కోట్లకు పైగానే కలెక్షన్స్ సాధించినట్లుగా తెలుస్తోంది. ఓవరాల్ గా 8 రోజుల్లో వరల్డ్ వైడ్ గా రూ. 95.20 కోట్లు వసూలు చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసారు.

అక్కినేని హీరోలు రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరితో చూడాలని ఫ్యాన్స్ అంతా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. నిర్మాత బన్నీ వాసు మొదటి నుంచీ ఈ క్లబ్ గురించే మాట్లాడుతున్నారు. 'తండేల్' మూవీని వంద కోట్ల క్లబ్ లో కూర్చోబెట్టి నాగచైతన్య ఋణం తీర్చుకుంటానని చెబుతూ వచ్చారు. పోస్టర్ రెడీ చేస్తున్నామని నాగార్జునకు కూడా మాటిచ్చారు. ఇంకో 5 కోట్లు వస్తే సరిపోతుంది కనుక, ఈరోజు వసూళ్లతో రూ.100 కోట్ల మార్క్ ను క్రాస్ చేసే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒకవేళ ఇవాళ మిస్ అయినా రేపు ఎలాగూ ఆదివారం హాలిడే ఉంది. సో ఈజీగా వంద కోట్లను క్రాస్ చేస్తుందని భావిస్తున్నారు. అలానే త్వరలోనే నార్త్ అమెరికాలో %వి%1 మిలియన్ క్రాస్ చేస్తుందని అంటున్నారు.

'తండేల్' సినిమాకి రిలీజ్ ముందు నుంచే మంచి బజ్ ఉంది. ప్రమోషనల్ కంటెంట్ హైప్ క్రియేట్ చేసింది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. ప్రమోషన్స్ కూడా గట్టిగా చేసారు. సినిమా విడుదలైన తర్వాత కూడా ప్రచారానికి బ్రేక్స్ వేయలేదు. చిత్ర యూనిట్ జోరుగా సక్సెస్ సెలబ్రేషన్స్ చేస్తున్నారు. ఇవన్నీ సినిమాకి వీక్ డేస్ లోనూ భారీ వసూళ్లు రావడానికి హెల్ప్ అయ్యాయి. శనివారం సాయంత్రం హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో తండేల్ టీం సందడి చేయనుంది. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ టీంకి సపోర్ట్ గా వెళ్లనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు.

# వాలంటైన్స్ డే పోస్ట్ అర్థమిదేనా

స్టార్ హీరోయిన్ సమంత వాలంటైన్స్ డే రోజు చేసిన సోషల్ మీడియా పోస్ట్‌లు కొత్త అనుమానాలకు తెర లేపాయి. సమంత సింగిల్ అని ఇన్నాళ్లు అనుకున్నాం. కానీ ఆమె ప్రేమలో ఉన్నారు, ఆమె తన ప్రేమను చెప్పడం కోసం కొన్ని ఫోటోలను షేర్ చేశారు అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆమె ప్రేమలో ఉన్నారా? లేదా? అన్నది అయితే ఎవ్వరికీ తెలియడం లేదు. సమంత, నాగ చైతన్యల ప్రేమ బంధం ఎన్నో రోజులు కొనసాగలేదు. పరస్పర అంగీకారంతోనే విడిపోతోన్నామంటూ సమంత, నాగ చైతన్య విడాకుల విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. విడాకుల ప్రకటన సమయంలో అందరూ సమంతదే తప్పు అన్నట్టుగా మాట్లాడారు. కానీ సమంత ఆ తరువాత పలు సందర్భాల్లో మాట్లాడుతూ.. నాగ చైతన్య మీద పరోక్షంగా కౌంటర్లు వేసింది. తన మాజీ భర్త గురించి సమంత చాలా సందర్భాల్లో మాట్లాడింది. మరో వైపు నాగ చైతన్య సైతం సమంత గురించి రెండు, మూడు సార్లు స్పందించాడు. శోభిత, చైతూల డేటింగ్ గురించి ఎన్నో రూమర్లు వచ్చాయి. చివరకు అవే నిజం అయ్యాయి. అయితే ఇప్పుడు సమంత డేటింగ్ గురించి రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. నేషనల్ మీడియాలో సమంత, ఫ్యామిలీ మెన్ డైరెక్టర్ రాజ్ గురించి రూమర్లు వస్తుంటాయి. ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారని వార్తలు రాసేస్తున్నారు. కానీ సమంత వీటిపై ఎప్పుడూ స్పందించలేదు. తాజాగా సమంత వాలెంటైన్స్ డే సందర్భంగా వేసిన పోస్టుల్ని చూస్తుంటే మళ్లీ ప్రేమలో పడినట్టుగా అనిపిస్తోంది. మరి నిజంగానే సమంత ప్రేమలో ఉందా? మళ్లీ పెళ్లికి రెడీ అవుతుందా? అన్నది తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. సమంత ప్రస్తుతం రాజ్ అండ్ డీకేలతో అయితే క్లోజ్‌గానే ఉంటోంది. గత ఏడాది వారి దర్శకత్వంలోనే సిటాడెల్ అంటూ సమంత ఆడియెన్స్ ముందుకు వచ్చింది. అయితే సమంత మయోసైటిస్ నుంచి పూర్తిగా కోలుకున్నట్టు కనిపిస్తోంది. కరోనా టైంలో మయోసైటిస్‌తో సమంత ఎంతగానో బాధపడింది. చికిత్స కోసం రకరకాల పద్దతుల్ని కూడా వాడింది. ఆయుర్వేదం, ప్రకృతి వైద్యాన్ని కూడా ఆశ్రయించింది. ఇప్పుడు సమంత పూర్తి ఆరోగ్యవంతంగా మారింది. బంగారం అంటూ సమంత ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు ప్రిపేర్ అవుతోంది.



# కాస్టింగ్ కాల్‌కు రిజెక్ట్



మంచు విష్ణు నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కన్నప్ప' సమ్మర్ స్పెషల్ గా ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో పాన్ ఇండియా వైడ్ గా జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ గెస్ట్ రోల్ లో నటించడంతో పాన్ ఇండియా మార్కెట్ లోనూ ఈ ప్రాజెక్ట్ గురించి డిస్కషన్స్ జరుగుతున్నాయి. రుద్ర పాత్ర చేసినందుకు గాను డార్లింగ్ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని విష్ణు తెలిపారు. అయితే ఇప్పుడు ప్రభాస్, సందీప్ కాంబోలో తెరకెక్కనున్న 'స్పిరిట్' మూవీలో నటించడానికి మంచువారబ్బాయి ఆసక్తి కనబరుస్తున్నారు.

ఔత్సాహిక నటీనటులకు రెబల్ స్టార్ ప్రభాస్ సినిమాలో నటించే సువర్ణావకాశం అందిస్తున్నారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఆయన హీరోగా నటిస్తున్న 'స్పిరిట్' చిత్రం కోసం ఈ మధ్యనే కాస్టింగ్ కాల్ ఇచ్చారు. వయసుతో సంబంధం లేకుండా, పురుషులు స్త్రీలు అందరికీ ఈ అవకాశం కల్పిస్తున్నట్లు భద్రకాళి పిక్చర్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఆసక్తి ఉన్న వారు తమ ప్రొఫైల్స్ ను పంపించాల్సిందిగా కోరుతూ ఓ మెయిల్ ఐడీ కూడా ఇచ్చింది. అయితే దీనికి మంచు విష్ణు కూడా అప్లై చేసుకున్నట్లుగా చెబుతున్నారు.

'స్పిరిట్' కాస్టింగ్ కాల్ కు సంబంధించిన పోస్ట్ కు టాలీవుడ్ హీరో మంచు విష్ణు తాజాగా స్పందించారు. "అబ్బా! నేను కూడా దరఖాస్తు చేసుకున్నాను. ఇప్పుడు వెయిట్ చేసి చూద్దాం" అంటూ ఓ ట్వీట్ పెట్టారు. సరదాగా అన్నాడో, నిజంగానే ప్రభాస్ సినిమాలో నటించాలని ఆశ పడుతున్నాడో తెలియదు కానీ.. విష్ణు పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు ఆల్ ది బెస్ట్ చెబుతూ పాజిటివ్ ట్వీట్స్ పెడుతుంటే, మరికొందరు మాత్రం ఎప్పటిలాగే ట్రోల్స్ చేస్తున్నారు. ప్రభాస్, సందీప్ ఈ అప్లికేషన్ ను పక్కా రిజెక్ట్ చేస్తారంటూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నవారు కూడా ఉన్నారు.

మంచు ఫ్యామిలీకి ప్రభాస్ తో మంచి సాన్నిహిత్యం ఉంది. విష్ణుతో కంటే ఆయన తండ్రి మోహన్ బాబుతో డార్లింగ్ కు మంచి బాండింగ్ ఉంది. వీరిద్దరూ చాలా క్లోజ్ గా ఉంటారనే సంగతి ఇండస్ట్రీలో ఉన్న వారందరికీ తెలుసు. ప్రభాస్ హీరోగా నటించిన 'బుజ్జిగాడు' మూవీలో మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు లేటెస్టుగా మోహన్ బాబు నిర్మాణంలో మంచు విష్ణు డ్రీం ప్రాజెక్ట్ గా తెరకెక్కుతున్న 'కన్నప్ప' చిత్రంలో ప్రభాస్ గెస్ట్ రోల్ ప్లే చేసారు. రుద్ర అనే పాత్రలో కనిపించబోతున్నారు. దీని కోసం అతను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని విష్ణు ఇటీవల వెల్లడించారు. మంచు విష్ణు కోసం 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ నటించారు కాబట్టి, 'స్పిరిట్' చిత్రంలో విష్ణుకి ఒక రోల్ ఇస్తారేమో అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే భద్రకాళి పిక్చర్స్ సంస్థ మాత్రం విష్ణు అప్లికేషన్ ను రిజెక్ట్ చేసినట్లుగా రిప్లై ఇచ్చింది. ఇకపోతే ఫిలిమ్ లేదా థియేటర్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నవారిని మాత్రమే తీసుకుంటామని కాస్టింగ్ కాల్ ప్రకటన లో కండిషన్ పెట్టారు. వీలైనంత త్వరగా నటీనటుల ఎంపిక పూర్తి చేసి, త్వరలోనే సెట్స్ మీదకు తీసుకెళ్లే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. కానీ ప్రభాస్ ఇతర కమిట్మెంట్స్ కారణంగా సమ్మర్ వరకూ సందీప్ రెడ్డికి డేట్స్ ఇవ్వకపోవచ్చనే మాట కూడా వినిపిస్తోంది.



# శ్రీను వైట్లకు మళ్లీ అవకాశం ఇస్తున్నారా?

శ్రీను వైట్లకు మళ్లీ నిర్మాతలు అవకాశం ఇస్తున్నారని టాక్. అసలే శ్రీను వైట్ల ఫాం కోల్పోయి హిట్టు కొట్టేందుకు నానా కష్టాలు పడుతున్నాడు. రాక రాక వచ్చే అవకాశాల్ని కూడా శ్రీను వైట్ల వాడుకోవడం లేదు. తన ఛట్రంలోంచి తానే బయట పడలేకపోతోన్నాడు. అవుట్ డేటెడ్ కామెడీ, అవే ట్రాకులతో మళ్లీ మళ్లీ సినిమాలు తీస్తూ బొక్క బోర్లా పడుతున్నాడు. చిరవకు విశ్వం అంటూ వచ్చి మళ్లీ డిజాస్టర్‌ను ఇచ్చాడు. ఒకప్పుడు కామెడి చిత్రాలకు అడ్రస్‌గా, బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీను వైట్ల ఉండేవాడు.

కామెడీ చిత్రాలు తీయడంలో, కామెడీ ట్రాక్ రాయడంలో బ్రాండ్ మార్క్‌గా మారిపోయాడు. ఢీ, రెడీ అంటూ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌లను అందించాడు. మహేష్ బాబుతో దూకుడు అంటూ రికార్డులు కొల్లగొట్టాడు. ఆ తరువాత శ్రీను వైట్ల డౌన్ ఫాల్ మొదలైంది. డిజాస్టర్ల మీద డిజాస్టర్లను ఇస్తూ ఆడియెన్స్‌ను విసిగిస్తూనే ఉన్నాడు. ఎన్ని ఫ్లాపులు వస్తున్నా తన పంథా మార్చుకోవడం లేదు. కొత్తగా ఆలోచించడం లేదు. అవే కామెడీ ట్రాకులు అంటూ కథ, కథనాన్ని గాలికి వదిలేస్తున్నాడు. ఇక శ్రీను వైట్లకు నెక్ట్ ప్రాజెక్ట్‌ని ఎవరు ఇస్తారు.. మళ్లీ ఆయన్ను నమ్మి కోట్లకు కోట్లు ఎవరు పెడతారు? అని అంతా అనుకున్నారు. అసలు శ్రీను వైట్లను నమ్మి ఏ స్టార్ హీరో ఇప్పుడు డేట్లు ఇస్తారనే చర్చలు అయితే జరుగుతూనే వచ్చాయి. శ్రీను వైట్ల కొత్త మూవీకి సంబంధించిన ఓ గాసిప్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ దర్శకుడి ఓ ప్రొడక్షన్ కంపెనీ మళ్లీ ఛాన్స్ ఇవ్వబోతోన్నట్టుగా సమాచారం. శ్రీను వైట్ల ఇది వరకు కలిసి చేసిన బ్యానర్‌లోనే మళ్లీ ఓ సినిమా చేస్తాడట. అంటే మైత్రీ లేదా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అయి ఉంటుందని అంతా అనుకుంటున్నారు. మరి శ్రీను వైట్ల చెప్పే కథను నమ్మి ఏ హీరో ముందుకు వస్తాడో చూడాలి. ఈ సారి అయినా శ్రీను వైట్ల తన మీద నమ్మకం పెట్టుకునే ఆడియెన్స్‌ను మెప్పిస్తాడా? లేదా? అన్నది చూడాలి.

# చిరంజీవితో మెగా మేనల్లుడు?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వంలో ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతోంది. సంక్రాంతికే రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేసుకున్నారు. ఇంకా న్యూ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయలేదు. ఈ మూవీ అప్డేట్ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏదైనా ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేసి, సినిమాపై బజ్ క్రియేట్ అయ్యేలా చేయాలని కోరుకుంటున్నారు. ఇలాంటి టైంలో వారి కోసం ఓ క్రేజీ అప్డేట్ బయటకు వచ్చింది. 'విశ్వంభర' సినిమాకి సంబంధించిన టాకీ పార్ట్ దాదాపుగా పూర్తయింది. రెండు సాంగ్స్, కొంత మేర ప్యాచ్ వర్క్ మాత్రమే పెండింగ్ ఉన్నాయి. అయితే ఇప్పుడు చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్ ను షూట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ అఫీషియల్ గా వెల్లడించారు. ఈ సందర్భంగా మెగా పోస్టర్ ను షేర్ చేసారు. ఇందులో చిరు జీప్ డోర్ ఓపెన్ చేస్తూ కనిపించారు. బ్లాక్ గ్లాసెస్ పెట్టుకొని స్టైలిష్ గా ఉన్నారు. ఎంఎం కీరవాణి కంపోజ్ చేసిన సెన్సేషనల్ ట్యూన్‌కు మెగాస్టార్ స్టెప్పులు వేయడం చూడటానికి విజువల్ ట్రీట్ లాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ పాటకు శోభి మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నట్లు తెలిపారు. 'విశ్వంభర' సినిమాలో మరో మెగా హీరో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ఓ స్పెషల్ రోల్ లో నటిస్తున్నట్లు ఫిలిం సర్కిల్స్ నుంచి న్యూస్ అందుతోంది. ఇవాళ తేజ్ సెట్స్ జాయిన్ అయినట్లుగా చెబుతున్నారు. ఇదే నిజమైతే చిరు ఇంట్రడక్షన్ సాంగ్ లో సాయి తేజ్ కనిపించే అవకాశం ఉంది. సాయి దుర్గ తేజ్ ఇప్పటికే తన చిన్న మామ పవన్ కల్యాణ్ తో 'బ్రో' సినిమా చేసాడు. పెద్దమామతో స్క్రీన్ షేర్ చేసుకోడానికి ఎదురు చూస్తున్నట్లుగా ఇటీవల అహోబిలంలో మీడియాతో అన్నారు. ఇంతలోనే చిరుతో నటిస్తున్నట్లు వార్తలు లీక్ అవడం గమనార్హం.

'విశ్వంభర' చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఆషిక రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువీ క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. విజువల్స్ ఎఫెక్ట్స్ మీద ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. ఆల్రెడీ రిలీజైన టీజర్ లో సీజీ వర్క్ పై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ట్రైలర్ తో అన్నిటికీ సమాధానం చెప్పాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మే లేదా జూన్ నెలలో మెగా మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారనే ప్రచారం జరుగుతోంది.

# కెలుకుడు అవసరమా?

విడుదలకు ముందే 'లైలా' సినిమాని వివాదంలోకి నెట్టిన పృథ్వీ వ్యాఖ్యల్ని తప్పు పట్టారు నటుడు బ్రహ్మాజీ. కమెడియన్ అంటే నవ్వించాలి కానీ.. ఇలా సమయం సందర్భం లేకుండా నోరు జారడం మంచిది కాదని.. ఖచ్చితంగా ఆయన చేసింది తప్పేనని అన్నారు బ్రహ్మాజీ. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'లైలా వివాదంలో కమెడియన్ పృథ్వీ చేసింది తప్పు. సినిమా ఫంక్షన్‌కి వచ్చి రాజకీయాలు మాట్లాడటం తప్పు. పృథ్వీపై వైసీపీ వాళ్లు అలా రియాక్ట్ కావడంలో తప్పేం లేదు. వాళ్ళంతా కరెక్టే. ఎలక్షన్స్ అయిపోయాయి. ఎలక్షన్స్ టైంలో నువ్వు ఏదైనా చేసుకో.. జోక్‌లు వేసుకో. ఇప్పుడు అంతా అయిపోయి.. ఎవరి పనుల్లో వాళ్లు ఉన్నారు. కొత్త పరిపాలన కూడా వచ్చేసింది. కానీ ఇప్పుడొచ్చి అలా మాట్లాడటం తప్పు. నూటికి నూరు శాతం తప్పు. పాపం ఆ హీరో (విశ్వక్ సేన్) చాలా మంచోడు. ప్రతి చిన్న ఫంక్షన్‌కి వెళ్తాడు. ఎలాంటి గర్వం ఉండదు. మొన్న మా సినిమా ఫంక్షన్‌కి వచ్చినప్పుడు కూడా.. గంటన్న ర కారులోనే కూర్చున్నాడు. వేరు ఫంక్షన్ జరగడం వల్ల ఆలస్యం అవుతుంటే.. పర్లేదు అన్నా నేను వెయిట్ చేస్తానని కారులో వెయిట్ చేశాడు. అంతలా సర్దుకుపోయే వ్యక్తి విశ్వక్ సేన్. లైలా ప్రమోషన్స్‌లో ఉండి కూడా.. చిన్న చిన్న సినిమాలను సపోర్ట్ చేస్తున్నాడు. ఎవరైనా పిలిస్తే.. పరి చయం ఉన్నా లేకపోయినా వెళ్తాడు. అంతమంచి వ్యక్తి. అతని సినిమా ఫంక్షన్‌కి వచ్చి.. ఈ వేదికను వేరే విధంగా వాడుకోవడం ఏంటి? వెధవ కామెంట్లు చేయడం ఎందుకు? ఆ సినిమాలో నటించావు కాబట్టి.. ఆ సినిమా గురించి మాట్లాడు. కమెడియన్‌వి కదా.. నవ్వించు. ఎవర్నో ఇంప్రెస్ చేయడానికి ఇక్కడ కెలుక్కోవడం ఎందుకు? ఈ విషయంలో పృథ్వీదే తప్పు. బాయ్ కాట్ చేసే వరకూ వెళ్లింది కానీ.. ఆడి గురించి వాళ్లెందుకు బాయ్ కాట్ ఎందుకు చేస్తారులే కానీ.. మళ్లీ తప్పు మాట్లాడలేదని అంటున్నాడు. సారీ చెప్తే హుందాగా ఉంటుంది. తప్పు చేసి తప్పుకాదంటే అయిపోతుందా? అది తప్పే. ఎందుకంటే అది సమయం కాదు.. సందర్భం కాదు. ఆ విషయం గురించి మాట్లాడటం. అయినా నీకు కెలకాలని ఉంటే ప్రెస్ మీట్ పెట్టుకుని మాట్లాడు. ఇప్పుడు అలా చేయడం కూడా తప్పే. ఎందుకంటే ఎవరిపని వాళ్లు చేసుకుంటే మంచిది. తిరుపతి కొండపై రాజకీయాలు మాట్లాడకూడదని రూల్ పెట్టారు. అలాగే సినిమా ఫంక్షన్‌లలో రాజకీయాలు మాట్లాడకూడదని రూల్ పెడితే మంచిది' అంటూ పృథ్వీ దిగజారుడు వ్యాఖ్యల్ని తప్పుపట్టారు నటుడు బ్రహ్మాజీ.



# ప్రేమలో పడ్డ కళ్యాణ్ దేవ్!..



కళ్యాణ్ దేవ్ ప్రస్తుతం శ్రీజతో విడాకులు తీసుకున్నాడని అర్థం అవుతోంది. తన కూతురు నవిష్కని మిస్ అవుతున్నానంటూ కళ్యాణ్ దేవ్ పోస్టులు పెట్టడంతోనే ఈ విషయంపై అందరికీ క్లారిటీ వచ్చేసింది. కొత్తలో విడాకుల గురించి రూమర్లు వచ్చాయి. కానీ శ్రీజ, కళ్యాణ్ దేవ్ వాటిపై ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. నవిష్క వల్ల ఈ మ్యాటర్ మీద అందరికీ ఓ క్లారిటీ వచ్చింది.

లవ్ మోడ్ ఆన్ అంటూ కళ్యాణ్ దేవ్ పోస్టులు పెడుతున్నాడు. లవ్ సింబల్స్ చూపిస్తున్నాడు. ఇక కళ్యాణ్ దేవ్ వ్యవహారాలు చూస్తుంటే మళ్లీ పెళ్లికి సిద్దం అయినట్టుగానే కనిపిస్తోంది. వాలెంటైన్స్ డే సందర్భంగా వేసిన పోస్టులో ఓ అమ్మాయి చేతులు కనిపిస్తున్నాయి. ఆ గోర్ల పెయింట్ వేసుకున్న అమ్మాయి ఎవరు అని ఒకరు.. ఆ లాంగ్ నెయిల్స్ ఉన్న వ్యక్తి ఎవరు? అని మరి కొందరు ఇలా ఆరాలు తీస్తున్నారు. కళ్యాణ్ దేవ్ వేసిన ఈ పోస్ట్ వల్ల ఇప్పుడు నెట్టింట్లో కొత్త చర్చలు అయితే స్టార్ట్ అయ్యాయి. మరి కళ్యాణ్ దేవ్ పోస్ట్ చేసిన రీజన్ ఏంటి? ఆ పోస్టులో ఉన్న ఆ వ్యక్తి ఎవరు? అన్నది తెలియాలంటే ఇంకొన్ని రోజులు అయితే ఆగాల్సి ఉంటుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,